ఈనాడు
మెదక్
మంగళవారం 2 జనవరి 2018 16 పేజీలు

నమ్మకమే ప్రధానం

ఎస్పీ చందనాదీప్తి



కేక్ కట్ చేస్తున్న ఎస్పీ చందనాదీప్తి, చిత్రంలో అదనపు ఎస్పీ నాగరాజు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగేలా జిల్లా పోలీస్ యంత్రాంగం చిత్తశుద్ధితో పని చేయాలని ఎస్పీ చందనా దీప్తి సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కేక్ కట్ చేశారు. అనంతరం జిల్లాలోని పోలీస్ అధికారులతో సమావేశమై మాట్లాడారు. విధి నిర్వహణలో నిజాయతీగా ఉంటూ ప్రజలకు తగిన న్యాయం చేస్తూ శాఖకు గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ ఏడాది అధికారులు, సిబ్బంది బాగా పని చేసి నేరాలను నియంత్రించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగరాజు, మెదక్, తూప్రాన్ డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రాంగోపాల్‌రావు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఇక నేరుగా ఫిర్యాదు..!

- గత విద్యాసంవత్సరంలో జిల్లాలో మూడు బీసీ గురుకులాలను ప్రారంభించగా.. హవేలి ఘణపూర్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల అద్దె భవనంలో ఏర్పాటు చేశారు. మైనార్టీ గురుకులాలు సైతం ఆయా పాఠశాలల ప్రాంగణంలో కొనసాగుతున్నాయి. ఇలాంటి చోట్ల విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వాటిని ఎవరికీ చెప్పే అవకాశం ఉండడం లేదు.
- కొన్నాళ్ల కిందట జిల్లా కేంద్రం మెదక్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో భోజనం విషయంలో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.
- గతంలో రామాయంపేట ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనం సరిగ్గా లేకపోవడంతో విద్యార్థినులు ఇంటి నుంచి భోజనం తెచ్చుకునేవారు.



ఆదర్శ, కస్తూర్బా, గురుకుల విద్యార్థులకు సదవకాశం

త్వరలో విద్యాసంస్థల్లో సమాచార కేంద్రాలు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే

విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించింది. ఇన్నాళ్లు వసతిగృహాల్లోని సమస్యలను బయటకు చెప్పుకునే అవకాశం ఉండేది కాదు. తల్లిదండ్రుల వద్ద ప్రస్తావించడం.. సమస్యలు మరింత జటిలంగా మారితే ఆందోళనకు దిగితే తప్ప తెలిసేది కాదు. కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న ఇబ్బందులను తెలుసుకోవడానికి, వసతిగృహ సమస్యలను తెలియజేసేందుకు ప్రభుత్వం ఆయా విద్యాలయాల్లో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇకపై విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసే అవకాశం కల్పించనుంది. జిల్లాలో 18 గురుకులాలు, 15 కస్తూర్బా బాలికల విద్యాలయాలు, 7 ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. గురుకులాల్లో 3,943 మంది, కస్తూర్బాలో 2,865, ఆదర్శ పాఠశాలల్లో 3,053 విద్యార్థులు చదువుకుంటున్నారు. వారంతా ఎక్కువగా గ్రామీణప్రాంతం నుంచి వచ్చిన వారే. ఉదయం నుంచి సాయంత్రం వరకు అభ్యసనం, అనంతరం అదే ప్రాంగణంలోని భవనాల్లో వసతి పొందుతున్నారు. గురుకులాలు, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలల్లో పౌష్టికాహారం అందిస్తున్నా.. పలు సందర్భాల్లో నాణ్యమైన ఆహార పదార్థాలు వడ్డించరనే ఆరోపణలు ఉన్నాయి. ఆయా చోట్ల వంట చేసేందుకు ఏటా టెండర్ నిర్వహిస్తారు. వాటిని దక్కించుకున్న గుత్తేదారులు తమ ప్రయోజనం కోసం నాణ్యమైన భోజనం వడ్డించరనే ఫిర్యాదులు వస్తున్నాయి. నెలలో ఒక ఆదివారం పాఠశాలకు వచ్చే తల్లిదండ్రులకు నాసి భోజనం

..మిగతా 7లో



వెల్దుర్తి-నర్సాపూర్ రహదారికి ఇరువైపులా నాటిన మొక్కలు

ప్రధాన రహదారులకు పచ్చదనం సొబగులు

- జిల్లాలో 83 కిలోమీటర్లు గుర్తింపు
- మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం

మెదక్, న్యూస్‌టుడే: సాధారణంగా పచ్చదనం పెంపొందింపజేయడంలో భాగంగా వానాకాలంలో మొక్కలు నాటుతారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం కూడా జూన్, జులై నెలల్లోనే నిర్వహిస్తుంది. కాగా జిల్లాలో గతేడాది అటవీశాఖ ప్రయోగాత్మకంగా ఎండాకాలంలో ప్రధాన రహదారుల వెంట మొక్కల పెంపకాన్ని చేపట్టింది. రెండు వరసలుగా విస్తరించిన రామాయంపేట-గజ్వేల్ రహదారి, మెదక్ మండల పరిధిలోని తీన్ నంబర్ చౌరస్తా నుంచి జిల్లా విద్యాశిక్షణ సంస్థ(డైట్) ముందు నుంచి హవేలిఘణపూర్ మండల కేంద్రం వరకు విస్తరించిన రహదారికి ఇరువైపులా 12 కిలోమీటర్ల మేర మొక్కలు నాటి ట్రీగార్డులు ఏర్పాటు చేశారు. సంరక్షణ చర్యలు తీసుకోవడంతో వేసవిలో నాటినప్పటికీ బాగా ఎదిగాయి. దీంతో ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 83 కిలోమీటర్ల మేర రోడ్లు, భవనాల శాఖ పరిధిలోని ప్రధాన రహదారుల వెంట నాటేందుకు అటవీశాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. ఈనెల నుంచి మార్చి వరకు ప్రణాళిక అమలు చేయాలని నిర్ణయించారు.

ఒకటికి...400

తూప్రాన్ అటవీ రేంజ్ పరిధిలోని తూప్రాన్

..మిగతా 7లో

వన్యప్రాణుల గణన

- వారం పాటు గుర్తింపు ప్రక్రియ




మెదక్, న్యూస్‌టుడే: జిల్లాలోని అటవీప్రాంతంలో వన్యప్రాణులు ఎన్నున్నాయనేది లెక్క తేలనుంది. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర ఎంత కీలకమో, వన్యప్రాణులది కూడా అంతే. జిల్లాలో 2014లో గణన నిర్వహించగా ప్రస్తుతం మళ్లీ చేపట్టేందుకు కార్యాచరణ ఖరారైంది. ఇదివరకు అటవీశాఖలో వన్యప్రాణి విభాగం ప్రత్యేకంగా ఉండేది. ఆ విభాగం ఆధ్వర్యంలోనే గణన ప్రక్రియ చేపట్టేవారు. గతేడాది జిల్లాల పునర్ వ్యవస్థీకరణ చేపట్టిన క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రాదేశిక, సామాజిక, వన్యప్రాణి విభాగాలన్నింటినీ ఒకే గొడుకు కిందకు తెచ్చింది. జిల్లాలోని 20 మండలాల పరిధిలో 58 వేల హెక్టార్ల అటవీ విస్తీర్ణం ఉంది. అటవీప్రాంతాలను ఆరు రేంజ్‌లు, 84 బీట్లుగా విభజించారు. ప్రధానంగా హవేలిఘణపూర్, మెదక్, రామాయంపేట, చేగుంట, కౌడిపల్లి, కొల్చారం, వెల్దుర్తి, శివ్వంపేట, నర్సాపూర్, పాపన్నపేట మండలాల పరిధిలో అటవీ ప్రాంతం ఎక్కువగా ఉంది. ఆయా చోట్ల చిరుతపులి, ఎలుగుబంటి, జింకలు, అడవి పందులు, ఏదులు, కొండగొర్రెలు, అడవి కుక్కలు, నెమళ్లు, కోతులు, కొండముచ్చులు పెద్దసంఖ్యలో ఉన్నాయి. ఇక మెదక్-కామారెడ్డి జిల్లాల సరిహద్దులో పోచారం వన్యప్రాణి అభయారణ్యం ఉంది. 12,984 హెక్టార్ల విస్తీర్ణంలో విస్తరించిన అభయారణ్యంలో కృష్ణ జింకలు, నీల్‌గాయ్, సాంబారు, ఎలుగుబంటి, కొండగొర్రెలు, నెమళ్లు, అడవి

..మిగతా 7లో

24×7

విద్యుత్తు సరఫరా నిరంతరం.. కలగొద్దు అవాంతరం..!



ఈ పరిస్థితి రానీయకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవశ్యం

నీటి వినియోగంలో ఉండాలి హద్దు

అవగాహనతోనే భూగర్భజలాల సంరక్షణ

ఈనాడు డిజిటల్, మెదక్-మెదక్ కలెక్టరేట్

ప్రయోగం ఫలించింది.. అనుకున్నట్లుగానే 24 గంటల విద్యుత్తు సరఫరా జిల్లాలో విజయవంతంగా అమలైంది. అన్నదాతలకు అపూర్వ కానుకను అందించాలనుకున్న తెలంగాణ సర్కారు కొత్త ఏడాది ఆరంభం నుంచే అంతటా ఇదే పంథా అమలు చేస్తోంది. గడిచిన కొన్ని నెలలపాటు అందించిన సరఫరాలో లోటుపాట్లను అధికారులు గుర్తించారు. వ్యవసాయానికి ఊతమిచ్చేలా తీసుకున్న నిర్ణయంతో విద్యుత్తు వినియోగం పెరిగింది. మరోవైపు సరఫరా ఉన్నంతసేపు బోర్ల చెంతన మోటర్లు నడుస్తుండటంతో నీటి వాడకం విషయంలో నియంత్రణ లేకుండాపోతోంది. దీనివల్ల పంట అవసరానికి మించి వినియోగించే పరిస్థితితోపాటు ఇష్టానుసారంగా భూగర్భజలాలను తోడేటయం సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో కనిపిస్తోంది.

విని'యోగమే' కీలకం..!

సిద్దిపేట జిల్లాలో 1,36,553, మెదక్ జిల్లాలో 88,951 వ్యవసాయ కనెక్షన్లున్నాయి. సరఫరా తీరులో మరిన్ని సౌకర్యాల్ని కల్పించేలా రెండు జిల్లాల పరిధిలో 33/11 కేవీ ఉపకేంద్రాలను ఏర్పాటు చేశారు. సిద్దిపేటలో 20 కిపైగా కొత్తవి ఏర్పాటవడంతో వాటి సంఖ్య 146కి పెరిగింది. మెదక్ జిల్లాలోనూ వాటి సంఖ్య 102కు చేరింది. కొత్తగా నియంత్రికల ఏర్పాటు, 102 ఫీడర్ల ద్వారా మెరుగైన సరఫరాకు అవసరమైన మార్పులు చేర్పులు చేశారు. ఇరు జిల్లాల్లో 24 గంటల విద్యుత్తు సరఫరాను ప్రయోగాత్మకంగా జులై 17 నుంచి అమలు చేస్తూ లోటుపాట్లను సరిచేశారు. ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో

..మిగతా 7లో

తాళం వెక్కిరిస్తోంది..!

- వైద్యుడు, సిబ్బంది కరవు
- నాలుగునెలలుగా తెరుచుకోని హోమియోపతి వైద్యశాల



గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న హోమియోపతి వైద్యశాల



సొంత భవనం నిర్మాణానికి కేటాయించిన స్థలం

న్యూస్‌టుడే, కౌడిపల్లి

నిత్యం వంద మంది వరకు సేవలు అందుకునేందుకు ఇక్కడికి వస్తుంటారు.. సుదూర ప్రాంతాల నుంచి వచ్చి మందులు తీసుకుంటూ సాంత్వన పొందేవారు. హోమియో వైద్యంపై ఉన్న నమ్మకంతో వివిధ ప్రాంతాల నుంచి సైతం ఇక్కడికి తరలివచ్చేవారు. ఓ వైపు ఆదరణ ఉన్నా మరో వైపు వైద్య సేవలకు గండి పడుతున్నా పట్టించుకునే వారు కరవయ్యారు. వైద్యులు, సిబ్బంది లేక మూతపడింది. ఈ విషయం తెలియక ఎంతోమంది నిత్యం వచ్చి నిరాశగా వెనుదిరుగుతున్నారు. వైద్యశాలను ఎప్పుడు తెరుస్తారో అంటూ ఎదురుచూడటం తప్ప ఏమీ చేయలేని దుస్థితి నెలకొంది.

కౌడిపల్లి మండలం వెల్మకన్న గ్రామంలో కొన్నేళ్ల కిందట హోమియోపతి వైద్యశాల ఏర్పాటుచేశారు. ఒక వైద్యుడు, కాంపౌండర్, అటెండర్‌తో ఆసుపత్రి కొనసాగింది. రోజూ 100 మంది వరకు రోగులు వస్తుండేవారు. ఇప్పుడా పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నాలుగు నెలల కిందట సిబ్బంది కొరతను సాకు చూపుతూ వైద్యశాలను మూసివేశారు.

పంచాయతీ కార్యాలయంలోనే..

గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ఓ చోట తాత్కాలికంగా హోమియోపతి వైద్యశాలను ప్రారంభించారు. అప్పటి నుంచి అక్కడే కొనసాగుతుంది. ఆస్తమా, కీళ్లనొప్పులు, మోకాళ్లనొప్పులు, జలుబు, ఎలర్జీ ఇతర రోగాలకు ఇక్కడ మందులు అందుబాటులో ఉండేవి. ఇక్కడ పని చేస్తున్న కాంపౌడర్‌ను వేరేచోటికి బదిలీ చేశారు. ఇన్‌ఛార్జి వైద్యుడిని నియమించడంతో ఇబ్బందులు పెరుగుతూ వచ్చాయి. అటెండర్ మాత్రమే మిగలడంతో కొన్నాళ్ల పాటు ఏదోలా నెట్టుకొచ్చారు. వచ్చే రోగులకు అటెండరే తనకు తెలిసిన వాటికి మందులు ఇచ్చి పంపుతుండేవాడు. హోమియో వైద్యానికి ఇప్పటికీ సమీప గ్రామాల్లో ఎంతో ఆదరణ ఉండటం గమనార్హం. మందులకు ఢోకా లేదు. నాలుగు నెలల క్రితం అటెండర్ పదవీవిరమణ చేయడంతో వైద్యశాలకు దిక్కు లేకుండా పోయింది. అప్పటి నుంచి తాళం వేసి ఉంచారు. వివిధ గ్రామాల నుంచి పలువురు ఇంకా వచ్చి వెళ్తూనే ఉన్నారు. సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

పక్కాభవనానికి స్థలం సిద్ధం..

హోమియోపతి వైద్యశాలకు పక్కాభవనం నిర్మాణానికి గ్రామంలో స్థలాన్ని ఎంపిక చేశారు. గ్రామం మధ్యలో ఉన్న సూరమ్మ బావిని పూడ్చి వేసి చదును చేశారు. ఈ ప్రాంతంలోనే ఆసుపత్రి పక్కాభవనం నిర్మించాలని నిర్ణయించారు. రెండేళ్ల క్రితమే స్థలాన్ని సిద్ధం చేసినా ఇంతవరకు అడుగు ముందుకు పడలేదు. వైద్యశాల మూతపడిన విషయమై గ్రామస్థులు రెండుసార్లు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వైద్యుడిని అందుబాటులోకి తీసుకొస్తానని హామీ ఇచ్చినా ఫలితం మాత్రం శూన్యం.

జిల్లాలో ఈ ఒక్క చోటే..

జిల్లాలో ఈ ఒక్క ఆసుపత్రి మాత్రమే మూతపడటం గమనార్హం. రామాయంపేట, వెల్దుర్తి, నర్సాపూర్ తదితర ప్రాంతాల్లో సేవలు సక్రమంగానే అందుతున్నాయి. పలుచోట్ల మందుల కొరత మాత్రం నెలకొంది.

ఇప్పటికీ రోగులు వస్తున్నారు: గంగాగౌడ్

మందుల కోసం ఇప్పటికీ రోగులు వస్తున్నారు. తాళం వేసి ఉండటం చూసి వెనుదిరిగి వెళ్తున్నారు. మందులు తీసుకోవడానికి వచ్చివారు అవస్థలు పడుతున్నారు. అధికారులు దృష్టి పెట్టి వైద్యశాలను తెరిపించాలి.

సేవలు అందేలా చర్యలు: శ్రీనివాస్

మూతపడిన వైద్యశాలను తెరిపించి రోగులకు వైద్య సేవలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలి. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన చాలామంది ఇక్కడికి వచ్చి మందులు తీసుకుంటుంటారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే చొరవ చూపాలి.



సిబ్బంది లేక మూతపడి..

ప్రమాదవశాత్తు మంజీర నదీ పాయలో పడి వివాహిత మృతి



నీటిలో తేలుతున్న యశోద మృతదేహం

హవేలి ఘనపూర్, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు ఏటిలో పడి వివాహిత మృతి చెందిన ఘటన మండల పరిధి సర్ధన గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన పిల్లి యశోద (28) ఆదివారం ఉదయం బట్టలు ఉతికేందుకు గ్రామ శివారులో ఉన్న మంజీర నదీ పాయకు వెళ్లింది. రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినా ప్రయోజనం కనిపించలేదు. సోమవారం ఉదయం యశోద మృతదేహం నీటిపై తేలగా కాలుజారి నీటిలో పడి మృతి చెంది ఉంటుందని భావిస్తున్నారు. హవేలి ఘనపూర్ ఎస్సై శ్రీకాంత్ ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహానికి పంచనామా నిర్వహించిన అనంతరం మెదక్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. యశోద తండ్రి నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు..



సాయికుమార్(పాతచిత్రం)

నంగునూరు రూరల్: అతివేగంగా ప్రయాణిస్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడటంతో ఓ యువకుడు మృతిచెందిన ఘటన నంగునూరు శివారులో సోమవారం చోటుచేసుకుంది. రాజగోపాలపేట ఏఎస్సై శంకర్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం జాలపల్లి గ్రామానికి చెందిన సాయికుమార్(19) తన ముగ్గురు స్నేహితులతో కలిసి నంగునూరు నుంచి స్వగ్రామానికి ఆటోలో వస్తున్నారు. నంగునూరు శివారులో ఆటో బోల్తాపడటంతో సాయికుమార్ అక్కడికక్కడే మృతిచెందగా మిగతా ముగ్గురికి స్వల్పగాయాలయ్యాయి. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి అన్న రాజ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజగోపాలపేట ఏఎస్సై శంకర్‌నాయక్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు..



మృతుడు యాదగిరి

సిద్దిపేట టౌన్: ద్విచక్ర వాహనం రహదారి విభాగినిని ఢీకొన్న ఘటనలో ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడు మృతిచెందాడు. సిద్దిపేట రూరల్ ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాలు.. కొమురవెల్లి మండలం మర్రిముస్త్యాలకు చెందిన చదరపల్లి యాదగిరి(27) సిద్దిపేటలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేస్తున్నారు. ఆదివారం పని నిమిత్తం సిద్దిపేట వచ్చారు. రాత్రి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. ఈ క్రమంలో పొన్నాల వద్ద రాజీవ్ రహదారిపై డివైడర్‌ను ఢీకొన్నారు. తీవ్రగాయాలైన అతన్ని స్థానికులు సిద్దిపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతిచెందారు. అతని తండ్రి మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

తాగిన మైకంలో బలవన్మరణం

రావురూకుల(సిద్దిపేట టౌన్): తాగిన మైకంలో వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డ సంఘటన మండలంలోని రావురూకులలో చోటుచేసుకుంది. సిద్దిపేట రూరల్ ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాలు.. మండలంలోని రావురూకుల గ్రామానికి చెందిన కనకరాజు(35) కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కొంతకాలంగా మద్యానికి బానిసైన అతను తరచూ భార్యతో గొడవపడేవాడు. ఈ క్రమంలో అతనిపై గతంలో పలు కేసులు నమోదయ్యాయి. ఆ కేసుల నుంచి ఎలా బయటపడాలని తరచూ ఆలోచించేవాడు. మనస్తాపానికి గురైన అతను తాగిన మైకంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆదివారం రాత్రి చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. సిద్దిపేట జిల్లా ఆసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

నీటిపారుదల శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్..



శంకర్(పాతచిత్రం)

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నీటిపారుదల శాఖ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి, స్థానిక నీటి పారుదల శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న శంకర్ (56) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. పాపన్నపేట మండలం అర్కెల గ్రామానికి చెందిన అతను ఇటీవల నీటి పారుదల శాఖ ఉద్యోగుల సంఘానికి జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. మృతుడికి భార్య భారతి, ఇద్దరు కూతుళ్లు, కొడుకు ఉన్నారు. శంకర్ మృతి పట్ల టీఎన్జీవో జిల్లా కార్యదర్శి దొంతి నరేందర్, నీటి పారుదల శాఖ డీఈ శివ నాగరాజు, జేఈలు చాందీరాం, కుషాల్, నీటిపారుదల శాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సిద్ధిరాములు సంతాపం తెలిపారు.

పెంపుడు కుక్కకు జన్మదిన వేడుకలు



నర్సాపూర్‌కు చెందిన దుర్గప్పగారి సుభాష్‌గౌడ్ తాను పెంచుకుంటున్న మ్యాక్స్ (శునకం) తొమ్మిదో పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా చేపట్టారు. బస్టాండు సమీపంలో నివాసం ఉండే అతడు సమీపంలోని అందరినీ వేడుకలకు ఆహ్వానించారు. కుటుంబసభ్యులు, బంధువుల కోలాహలం మధ్య కేకు కోశారు. తమ ఇంటికి కాపలాగా ఉండే శునకాన్ని తమ కుటుంబంలో ఒకరిగా చూసుకుంటామని యజమాని చెప్పుకొచ్చారు.

– న్యూస్‌టుడే, నర్సాపూర్

బాహ్య వలయ రహదారి నిర్మించాలని డిమాండ్

సంగారెడ్డి అర్బన్: సంగారెడ్డి పట్టణం చుట్టూ బాహ్య వలయ రహదారి (రింగ్ రోడ్డు) నిర్మించాలని భారతీయ కిసాన్ సంఘం డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక సంఘం కార్యాలయంలో జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పి. నర్సింహారెడ్డి మాట్లాడారు. చెరకు ట్రాక్టర్లు, లారీలు గణపతి పరిశ్రమకు తీసుకు వెళ్లడానికి ప్రత్యేక దారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సంగారెడ్డి పట్టణం చుట్టూ బాహ్య వలయ రహదారి నిర్మిస్తే రైతులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. పంట నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. చెరకు సాగును ప్రోత్సహించేందుకు యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు పర్మిట్లు అత్యధికంగా ఇచ్చి సాగు పెంచేందుకు తోడ్పాటును అందించాలన్నారు. ఈనెల 19న సంగారెడ్డి పట్టణానికి భారతీయ కిసాన్ సంఘ్ కేంద్ర సంఘటన కార్యదర్శి దినేశ్ కులకర్ణి వస్తున్నందున్న రైతులు సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు సదానందరెడ్డి, యాదగిరిరెడ్డి, వీరప్ప, ఆశిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



ఇంటిలోకి దూసుకెళ్లిన లారీ

ములుగు, న్యూస్‌టుడే: రజీవ్ రహదారిపై ఆదివారం రాత్రి త్రుటిలో ఘోర రోడ్డు ప్రమాదం తప్పింది. ములుగు ఎస్సై వీరన్న తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాత్రి ఒంటి గంట ప్రాంతంలో కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు లారీ వెళ్తున్న సమయంలో వంటిమామిడి వైపు నుంచి వచ్చిన కారు హఠాత్తుగా ములుగు బస్టాండు వద్ద నర్సంపల్లి వైపు తిరిగింది. దీంతో లారీ కారును ఢీ కొట్టి పక్కనే ఉన్న ఇంటిలోకి దూసుకెళ్లడంతో ఇల్లు దెబ్బతింది. అక్కడే ఉన్న విద్యుత్తు స్తంభం విరిగిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. విషయం గమనించి ఇంట్లో నిద్రిస్తున్న వారు ప్రాణ భయంతో పరుగులు తీశారు.

మరింత మెరుగైన సేవలు: సీపీ

సిద్దిపేట టౌన్: సిద్దిపేట పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పోలీసు కమిషనరేట్‌లో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన సీపీ శివకుమార్ కేక్ కోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ఇప్పటివరకు హోంగార్డు నుంచి అధికారుల వరకు అందరూ కష్టపడి పని చేయడంతో కమిషనరేట్‌కు మంచి పేరు వచ్చిందన్నారు. 2018 సంవత్సరంలో అదే స్ఫూర్తితో మరింత సాంకేతికతను ఉపయోగించి కమిషనరేట్‌ను ముందంజలో నిలపాలన్నారు. సామాజిక పోలీసింగ్‌లో భాగంగా డీజీపీ సూచించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. అనంతరం పలువురు అధికారులు, సిబ్బంది కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తరువాత మందపల్లి ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ వద్ద ఏఆర్ సిబ్బందితో కలిసి కేక్ కోశారు. అదనపు డీసీపీ నర్సింహారెడ్డి, అదనపు సీపీ బాపురావు, ఏసీపీలు, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతనోత్సాహం... సంబురం



నర్సాపూర్ బీవీఆర్ఐటీలో విద్యార్థినుల సంబరాలు

- కొత్త ఏడాదికి స్వాగతం పలికిన ప్రజలు
- జిల్లావ్యాప్తంగా వేడుకలు

నూతన సంవత్సర వేడుకలు జిల్లాలో అంబరాన్నంటాయి. పలు ప్రాంతాల్లో ఆదివారం అర్ధరాత్రి కేకులు కోశారు. సోమవారం ఉదయం సైతం ఆ ఉత్సాహం కొనసాగింది. ఇళ్ల ఎదురుగా ఆకట్టుకునేలా ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఏడాదంతా ఆనందంగా గడవాలని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. జిల్లా వ్యాప్తంగా కొత్త ఏడాది వేడుకలను కళ్లకు కట్టే చిత్రాలివీ...



సిద్దిపేటలో కేకు కోస్తున్న మంత్రి హరీశ్‌రావు



సీపీ శివకుమార్‌కు కేక్ తినిపిస్తున్న అదనపు సీపీ బాపురావు



దుబ్బాక రామసముద్రం చెరువు కట్టపై కేకు కోస్తున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి



హుస్నాబాద్ మైనార్టీ గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్....



మెదక్ వసతి గృహంలో కేక్ కోస్తున్న ఆర్డీవో నగేశ్, గిరిజన సంక్షేమాధికారి కోటాజీ

సందడిగా కోమటిచెరువు

సిద్దిపేట, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం తొలి రోజున ప్రజలు కోమటిచెరువుపై సందడి చేశారు. పట్టణంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పర్యాటకులు ఈ చెరువు వద్ద నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. యువతీ, యువకులు పెద్దఎత్తున తరలివచ్చారు. దీంతో ఉదయం నుంచి రాత్రి వరకు సందడిగా మారింది. కుటుంబంతో పాటు వచ్చిన వారంతా చెరువు అందాలు వీక్షిస్తూ కబుర్లలో మునిగితేలారు. పిల్లలు ఆట వస్తువులతో ఆనందంగా గడిపారు. పర్యాటకులు పడవల్లో షికారు చేశారు. సాహసక్రీడల పార్కు కూడా సందడిగా మారింది.



కోమటి చెరువు వద్ద చిన్నారుల ఆటలు



మెదక్ పట్టణం నవాబుపేటలో యువత ఉత్సాహం

సీఎం కేసీఆర్‌కు ఉపసభాపతి శుభాకాంక్షలు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఉప సభాపతి, మెదక్ శాసనసభ్యురాలు పద్మా దేవేందర్‌రెడ్డి దంపతులు సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ ప్రగతి భవన్‌లో వారు సీఎంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సిద్దిపేట, న్యూస్‌టుడే: రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సోమవారం కలిసింది. పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి చిత్తశుద్ధిగా కృషి చేయాలని ఈ సందర్భంగా కేసీఆర్ బృందానికి సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగుల సంఘం కార్యదర్శి రహ్మాన్, కోశాధికారి రాజేశం, ఉపాధ్యక్షులు టి. శ్రీనివాస్‌రావు, భిక్షపతి, నేతలు నరేందర్, క్రిష్ణ, హరీశ్ పాల్గొన్నారు.



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న పద్మా దేవేందర్‌రెడ్డి దంపతులు

హోరాహోరీగా టీ-20 లీగ్

సిద్దిపేట టౌన్: హెచ్‌సీఏ ఆధ్వర్యంలో జి.వెంకటస్వామి జ్ఞాపక తెలంగాణ టీ-20 లీగ్ రెండో రోజయిన సోమవారం హోరాహోరీగా సాగింది. సిద్దిపేట లఘు క్రీడా మైదానం వేదికగా కామారెడ్డి-నిజామాబాద్ జట్లు నువ్వా-నేనా అన్నట్లుగా తలపడ్డాయి. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేపట్టిన నిజామాబాద్ జట్టు 20 ఓవర్లలో ఆరు వికెట్లు నష్టపోయి 147 పరుగులు తీసింది. తరువాత బ్యాటింగ్ చేపట్టిన కామారెడ్డి జట్టు 131 పరుగులు మాత్రమే చేసింది. 16 పరుగుల తేడాతో నిజామాబాద్ విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా మజీద్ నిలిచారు. ఈ మేరకు రూ.వేయి నగదు బహుమతి అందుకున్నారు. సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మల్లికార్జున్, నిజామాబాద్ జిల్లా సంయుక్త కార్యదర్శి సురేందర్, అమిర్జాని పాల్గొన్నారు. అంతకుముందు క్రీడాకారులను జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాంరెడ్డి, ఓఎస్డీ బాలరాజు పరిచయం చేసుకున్నారు. వారికి దుస్తులు పంపిణీ చేశారు.



బెజ్జంకిలో సీఎం కేసీఆర్, హరీశ్‌రావు, బాలకిషన్ చిత్రాలకు క్షీరాభిషేకం

నిరంతర విద్యుత్తుపై హర్షం

బెజ్జంకి, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగానికి ప్రభుత్వం నిరంతర విద్యుత్తు సరఫరాను అమల్లోకి తీసుకురావడం పట్ల రైతు సమన్వయ సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం బెజ్జంకిలోని ప్రధాన కూడలి వద్ద సమితి సభ్యులు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే బాలకిషన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించి, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. 'సాగుకు నిరంతర, నాణ్యమైన విద్యుత్తు అందించడంతో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని మండల సమన్వయకర్త ఒంటెల సంపత్ రెడ్డి అన్నారు. ఇకపై రైతులకు విద్యుత్తు కష్టాలు ఉండవని, భూగర్భ జలాలను అవసరం మేరకు జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి నర్సయ్య, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మణ్, తెరాస పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, శ్రీపతి, సత్యనారాయణరెడ్డి, భూమయ్య, మధు, వేణు, శ్రీనివాస్‌రెడ్డి, రామారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



క్రీడాదుస్తులు అందజేస్తున్న ఓఎస్డీ, జిల్లా బీసీ సంక్షేమాధికారి

మెదక్

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

రామాయంపేట, న్యూస్‌టుడే: రామాయంపేట మండల కేంద్రంలోని విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల దృష్ట్యా నేడు (మంగళవారం) విద్యుత్తు సరఫరాలో అంతరాయం నెలకొంటుందని ఏడీఈ సంతోష్ కుమార్ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిజాంపేట, రామాయంపేట సెక్షన్‌లో అంతరాయం నెలకొంటుందని వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

ఇంక్రిమెంట్ ప్రకటనపై హర్షం

మెదక్, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్తు సరఫరా నేపథ్యంలో విద్యుత్తు ఉద్యోగులకు స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ ఇస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనపై తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు కార్మిక సంఘం (టీఆర్‌వీకేఎస్) దక్షిణ మండల విద్యుత్తు పంపిణీ సంస్థ (టీఎస్ఎస్పీడీసీఎల్) అధ్యక్షులు భాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు, సీఎండీ రఘుమారెడ్డిలు సీఎంను కలిసిన సందర్భంగా ఈ ప్రకటన చేశారని తెలిపారు.

రామాయంపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు ఉద్యోగులు చేస్తున్న కృషిని గుర్తించి నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి ఇంక్రిమెంటు ప్రకటించడం హర్షణీయమని టీఆర్‌వీకేఎస్ (తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం) తూప్రాన్ డివిజన్ అధ్యక్షుడు పంబల్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.

ముమ్ముందు ఎలా ఉండనుందో...!

కొనసాగుతున్న నీటి దుబారా ■ వేసవిలో రానుంది గాభరా ■ అడుగంటుతున్న భూగర్భ జలాలు



చందంపేట రక్షిత తాగునీటి పథకానికి నీటిని అందించే బోరు బావి వద్ద నిరంతరం నీటి వృథా

న్యూస్‌టుడే, చిన్నశంకరంపేట

రోజురోజుకు తగ్గిపోతున్న భూగర్భ జలమట్టాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న వేసవిలో తాగునీటి సమస్య తీవ్రం కానుంది. అయినా గ్రామాల్లో నీటి దుబారా ఎక్కడికక్కడ కొనసాగుతూనే ఉంది. నీటి వృథా సమస్య ప్రస్తుతం చిన్నదిగానే కనిపించినా భవిష్యత్తులో విపరీత పరిణామాలు



సూరారంలో సింగిల్ ఫేజ్ మోటారు వద్ద కొనసాగుతున్న నీటి దుబారా

ఎదుర్కొనక తప్పదు. రానున్న వేసవి నాటికి మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి కుళాయి నీళ్లు అందించే అవకాశం కూడా కనిపించడం లేదు. పథకానికి సంబంధించిన పనులు నత్తనడకన కొనసాగుతుండటంతో సకాలంలో తాగునీళ్లు వచ్చే అవకాశం కూడా లేదని పలువురు భావిస్తున్నారు. గ్రామాల్లో కొనసాగుతున్న నీటి దుబారాకు అడ్డుకట్ట వేసి, అధికారులు ముందు జాగ్రత్తగా నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరముంది. లేదంటే వేసవిలో సమస్య తీవ్రమై మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చేలా ఉంది. ప్రజలు సైతం నీటి దుబారాను నివారిస్తేనే భవిష్యత్తులో నీటి ఇబ్బందులు దూరమవుతాయి.

కొరవడిన నియంత్రణ.. కానరాని పరికరాలు..

- మండలంలో 17 పంచాయతీలు, మరో పది మధిర గ్రామాలు, తండాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సింగిల్ ఫేజ్ మోటార్లు నిరంతరం నడవని గ్రామం అంటూ లేదంటే ఆశ్చర్యం కలుగక మానదు.
- 24 గంటల విద్యుత్తు సరఫరాతో గ్రామాల్లోని సింగిల్ ఫేజ్ మోటార్లు నిరంతరం నడుస్తున్నాయి. నడుస్తున్న మోటార్లను నియంత్రించేందుకు చాలా చోట్ల ఎలాంటి ఏర్పాట్లు లేవు.
- నియంత్రించే పరికరాలు అందుబాటులో ఉంటే నీళ్ల అవసరం ఉన్నప్పుడు మోటార్లు నడిపించుకుని ఆపై ఆపివేయవచ్చు.
- సింగిల్‌ఫేజ్ మోటార్లతో పాటు రక్షిత తాగునీటి పథకాలకు సంబంధించిన మోటార్లు సైతం నిరంతరం నడుస్తున్నాయి. ట్యాంకులు పొంగి పొర్లుతున్నాయి.
- ట్యాంకులు నిండగానే మోటార్లను ఆపివేస్తే విలువైన విద్యుత్తుతో పాటు భూగర్భ జల వనరులు దుబారా కాకుండా కాపాడుకోవచ్చు.
- ఒక్కో మోటారు ద్వారా ప్రతినిత్యం పది కుటుంబాలకు సరిపడా నీటి వృథా కొనసాగుతోంది.



చిన్నశంకరంపేట పశువుల సంత ప్రాంతంలో ..

- మోటార్లను నియంత్రించడానికి అవసరమైన పరికరాలను ఏర్పాటు చేస్తే కొంతవరకైనా నీటి దుబారాను నివారించవచ్చు.
- పంచాయతీ కార్యదర్శులు, పాలకవర్గ ప్రతినిధులు ఇప్పటికైనా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరముంది.
- మోటార్లు నిరంతరం నడవడం వల్ల త్వరగా కాలిపోతున్నాయి. తద్వారా పంచాయతీలపై అదనపు భారం పడుతోంది.
- మోటార్లు మరమ్మతులు చేయించడానికి సమయం, డబ్బు వృథాతో పాటు ఇతర నష్టాలు ఉన్నాయి.

అవసరమైన చర్యలు తీసుకుంటాం

– కోటిలింగం, ఈఓపీఆర్‌ఆర్డీ, చిన్నశంకరంపేట

పంచాయతీ కార్యదర్శులకు తగు ఆదేశాలు జారీచేసి నీటివృథా నివారణకు అవరసమైన అన్ని చర్యలు తీసుకుంటాం. ప్రజలు, పంచాయతీ పాలక వర్గాల ప్రతినిధులు కూడా సహకరించాల్సిన అవసరం ఉంది. ఆయా గ్రామాల్లో సింగిల్ ఫేజ్ మోటార్లను నియంత్రించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం.



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఉప సభాపతి

దైనందిని, కాలమానిని ఆవిష్కరణ

మెదక్, న్యూస్‌టుడే: టీపీఆర్టీయూ ఉమ్మడి జిల్లా నూతన సంవత్సర-2018 దైనందిని, కాలమానిని శాసన సభ ఉపసభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీఆర్టీయూ సంగారెడ్డి, మెదక్ జిల్లాల అధ్యక్షులు లచ్చిరెడ్డి, సంజీవయ్య, నాయకులు కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, మురళీధర్, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, హైదర్ హుస్సేన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘం యువజన విభాగం కన్వీనర్ నియామకం

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: బ్రాహ్మణ సంఘం యువజన విభాగం జిల్లా కన్వీనర్‌గా పట్టణానికి చెందిన దేశాయిపేట లింగమూర్తి శర్మ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షులు శాస్త్రుల మధుశ్రీ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కన్వీనర్‌గా నియమించడం పట్ల లింగమూర్తి శర్మ జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.



లింగమూర్తి శర్మ, జిల్లా కన్వీనర్

సంబురంగా నూతన సంవత్సరం వేడుకలు

మెదక్ అర్బన్, న్యూస్‌టుడే: నియోజకవర్గవ్యాప్తంగా కొత్త సంవత్సరం వేడుకలు అంబరాన్ని అంటాయి. అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో యువత ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మహిళలు ఇళ్ల ముందు రంగవల్లికలను తీర్చిదిద్దారు. మెదక్ మండలంలోని శివాయిపల్లి, పాతూర్, అవుసులపల్లి, రాయిన్‌పల్లి, ర్యాలమడుగు, తదితర గ్రామాల్లో ఆదివారం రాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాటలు, బాణసంచా పేల్చి నృత్యాలు చేశారు.

చిన్నశంకరంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నివాసాల ముందు రంగులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికేలా మహిళలు ముగ్గులు వేశారు. యువకులు కేక్ కోసి పంచిపెట్టారు. రంగులు చల్లుకుని నృత్యాలు చేశారు

హవేలి ఘనపూర్, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిల్లలు, యువకులు అర్ధరాత్రి నుంచి సంబరాలు ప్రారంభించారు.

రామాయంపేట, న్యూస్‌టుడే: నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని రామాయంపేట, నిజాంపేట మండలాల్లో ప్రజలు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి టపాకాయలు పేల్చి, కేకులు కోసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. స్నేహితులు, బంధువులకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం ఉదయం సమీప దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు.



మెదక్ మండలం అవుసులపల్లిలో..

సేవా కార్యక్రమాల విస్తరణకు సహకారం అవసరం

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కొత్త ఏడాదిలో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సభ్యులు సహకారం అందించాలని సత్యసాయి సేవా సమితి మెదక్ కన్వీనర్ వెంకట్‌గౌడ్ కోరారు. ఆదివారం రాత్రి స్థానిక సత్య సాయిబాబా ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శిరిగ ప్రభాకర్, బాధ్యులు వెంకటేశ్, రుక్మిణి, శ్రీరాం, సాయికృష్ణ, సత్యనారాయణ, రాములు, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు

హవేలి ఘనపూర్, న్యూస్‌టుడే: మండల పరిధి ముత్తాయికోట గ్రామంలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సిద్దేశ్వరాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి అర్చన, అభిషేకం, మహాలంకరణ తదితర పూజలు చేశారు. మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు.



చిన్నశంకరంపేట: మదూర్‌లో రంగులు చల్లుకుంటున్న యువత



చిన్నశంకరంపేటలో టపాసులు కాలుస్తున్న జనం



హవేలి ఘనపూర్‌లో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ..



రామాయంపేటలో రంగవల్లులు వేస్తున్న మహిళలు

మెదక్

పొంచి ఉంది ప్రమాదం..

హవేలి ఘనపూర్, న్యూస్‌టుడే: మండల పరిధి వాడి గ్రామ పంచాయతీ పరిధి దూప్‌సింగ్ తండా మార్గంలో ఉన్న వంతెన ప్రమాదకరంగా మారింది. వంతెనకు ఇరు వైపుల వాగులో పడకుండా నిర్మించిన రక్షణ గోడలు దెబ్బతినడంతో వాహనదారులు అదుపు తప్పి వాగులో పడే ప్రమాదం పొంచి ఉంది. సంబంధిత అధికారులు స్పందించి రక్షణ గోడలు నిర్మించాలని తండా ప్రజలు కోరుతున్నారు.

అందమైన చేతి రాత..


మార్చేను తలరాత

పది పరీక్ష ఫలితాల్లో కీలకం

చాలా మంది విద్యార్థుల అలసత్వం ■ తద్వారా అవకాశాలు కోల్పోతున్న వైనం

న్యూస్‌టుడే, పాపన్నపేట

అందమైన చేతిరాత విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశిస్తుంది. తలరాతను మార్చి ఉత్తమ ఫలితాలకు మార్గం చూపుతుంది. చేతిరాత బాగున్న విద్యార్థులు చదువులో ముందంజలో ఉంటారు. చేతిరాత మంచిగా ఉంటే తరగతిలో మొదటి స్థానంలో ఉండే అవకాశాలు అధికం. దీంతో ఆ విద్యార్థులు పరీక్ష ఫలితాల్లో ప్రథమస్థానం సాధించే అవకాశాలు కూడా అధికంగా ఉంటాయి. ఇంతటి ప్రాధాన్యమున్న చేతిరాతపై చాలా మంది విద్యార్థులు అలసత్వం వహిస్తున్నారు. ఫలితంగా ప్రతిభ ఉన్నా పరీక్ష ఫలితాల్లో ఆశించిన మార్కులు సాధించలేక నష్టపోతున్నారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో విద్యార్థులు రాసే జవాబు పత్రాల్లో చేతిరాత ఆణిముత్యాల్లా ఉంటే పరీక్ష పత్రాలను దిద్దేవారు ఆసక్తి చూపుతారు. కష్టపడి చదివి పరీక్షల్లో రాసిన జవాబు పత్రాల్లో చేతిరాత బాగా లేకపోతే మార్కులు తగ్గిపోయే ప్రమాదం ఉంది. అందువల్ల విద్యార్థులు చేతిరాతను మెరుగుపరచుకుని పరీక్షల్లో మంచి మార్కులు సాధించి చదువులో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు. వచ్చే మార్చి నెల పరీక్షల కాలం. మూడు నెలలు సమయం ఉండటంతో ఇప్పటి నుంచి విద్యార్థులు చేతిరాతను మెరుగుపరచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.



ఆణిముత్యాల్లా విద్యార్థుల చేతిరాత

ఇవీ పాటించాల్సిన జాగ్రత్తలు...

స్పష్టమైన అవగాహనతో రాయటం ప్రారంభించాలి. మొదటి వరుసలో ఎంత బాగా రాశామో చివరి వరకు కూడా అదేవిధంగా చేతి రాతను కొనసాగించాలి. వాక్య నిర్మాణంలో తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలి. రాసే సమయంలో ఎలాంటి తొందరపాటు తగదు. చేతిరాత మన ఆలోచనను, సమస్యల పరిష్కారంలో మన పాత్రను ప్రతిబింబిస్తుంది. చేతిరాత బాగున్న వారికి క్రమశిక్షణ బాగుంటుందనే విషయం ఉపాధ్యాయుల దృష్టిలో ఉంటుంది. మన చేతిరాతను చూసిన వారు మనపై మంచి అభిప్రాయం కలిగి ఉంటారని నిపుణుల అభిప్రాయం. అందువల్ల ఆణిముత్యాలాంటి అక్షరాలతో అందరినీ ఆకట్టుకోవచ్చు.

ఆణిముత్యాల్లాంటి అక్షరాలు అభివృద్ధికి సూచికలు

- అంజాగౌడ్, తెలుగు ఉపాధ్యాయులు



చాలామంది విద్యార్థులు కష్టపడి చదువుతున్నా చేతిరాత సరిగాలేక పరీక్షల్లో అనుకున్న స్థాయిలో మార్కులు సాధించలేకపోతున్నారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి. నిత్యం సాధన చేస్తే అక్షరాలను ఆణిముత్యాల్లా రాసి తమ ప్రతిభను మెరుగు పరచుకోవచ్చు. ఆంగ్లంలో కాలిగ్రఫీలో, తెలుగులో డబుల్ రూళ్లల్లో రాస్తుంటే చేతిరాత మెరుగుపడుతుంది. తెలుగు అక్షరాల్లో సున్నా గుండ్రంగా చుట్టడం చాలా ముఖ్యం. ఆంగ్లంలో వాలుగా గీతలు పెట్టి అక్షరాలు క్రమంలో రాస్తే రాతలో నైపుణ్యం సాధించవచ్చు. విద్యార్థి మొదటి తరగతి నుంచే చూచిరాత, కాపీ రైటింగ్ అలవాటు చేసుకుంటే ఉన్నత చదువులకు చేరేసరికి చేతిరాత ఎంతో బాగుంటుంది. అక్షరాలు ఆణిముత్యాల్లా ఉంటాయి.

మార్కుల సాధనకు కీలకం

- సూర్యకళ, ప్రధానోపాధ్యాయురాలు, పాపన్నపేట



మార్కుల సాధనలో అందమైన చేతిరాత ఎంతో కీలకం. అందువల్ల విద్యార్థులకు చేతిరాతలో మెలకువలు గురించి వివరిస్తుంటాం. చదువుతో పాటు అక్షరాలు అందంగా రాయాలని సూచనలు చేస్తుంటాం. పాఠ్యాంశాలు చూడకుండా పదే పదే రాయిస్తుంటాం. తద్వారా చేతిరాత మెరుగుపడుతుంది.

అధిక మార్కులు సాధించవచ్చు

- నవిత, విద్యార్థిని



అందమైన చేతిరాతతో మంచి మార్కులు సాధిస్తున్నా. చదవటానికి ఎంత ప్రాధాన్యం ఇస్తానో చూడకుండా గుండ్రంగా రాయటానికి అంతే ప్రాధాన్యం ఇస్తున్నా. చేతిరాతతో పాటు ప్రయోగాల చిత్రాలు కూడా పాఠ్యపుస్తకాల్లో ముద్రించిన విధంగా గీస్తున్నా. పాఠశాలలో అందరికంటే అత్యధిక మార్కులు సాధిస్తున్నా. దీంతో తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు నాపై ఎంతో గౌరవం చూపుతారు. చేతిరాత బాగుంటే మన రాత బాగుంటుందని చాలా మంది పెద్దవాళ్లు అంటుంటే అది నిజమేనేమోనని అనిపిస్తోంది.

అందరికంటే మిన్నగా ఉన్నా..

- భూమిక, విద్యార్థిని



పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలంటే చదువుతో పాటు చేతిరాత బాగుండాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. వారి సూచన మేరకు చేతిరాత మెరుగుపరచుకునేందుకు ప్రత్యేక శ్రద్ధతో సాధన చేశా. చేతిరాత బాగుండటం వల్ల పాఠశాలల్లో జరిగే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ప్రథమ స్థానంలో నిలుస్తున్నా. వార్షిక పరీక్షల్లో కూడా 10కి 10 పాయింట్లు సాధించేలా కృషి చేస్తున్నా. తప్పక మంచి ఫలితాలు సాధిస్తాననే నమ్మకం ఉంది. నా చేతి రాతను చూసి తోటి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఎంతో మెచ్చుకుంటున్నారు.

నిత్య సాధనతో మార్పు

- దుర్గాప్రసాద్, విద్యార్థి



నిత్యసాధనతో చేతిరాతలో మార్పు వస్తుంది. చేతిరాత బాగుంటుందని ప్రతి ఒక్కరూ అంటుంటే ఎంతో సంతోషంగా ఉంటుంది. చదువుతో పాటు చేతిరాతను బాగా రాయటానికి నిత్యసాధన చేస్తున్నా. తద్వారా మంచి మార్కులు సాధించటంతో పాటు గుర్తింపు కూడా వస్తుంది. తోటి విద్యార్థులు నా చేతిరాత గురించి పొగడుతుంటే ఎంతో సంతోషంగా ఉంటుంది.




మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

దిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి: ఎమ్మార్పీఎస్

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావడానికి రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు బాల్‌రాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభాకర్, సిద్ధిరాములు, యాదగిరి, మధు, రమేశ్ తదితరులు డిమాండ్ చేశారు. సోమవారం వారు స్థానిక ర.భ అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడుతూ.. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో తెరాస ఎంపీలు వర్గీకరణ అంశాన్ని లేవనెత్తక పోవడం శోచనీయమన్నారు. పార్లమెంట్ సమావేశాలు ముగిసేలోపు వర్గీకరణ బిల్లు చట్టం చేయాలని కోరారు. పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. తెరాస ప్రభుత్వం మాదిగల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని రుజువవుతోందని, దళితుల పట్ల సీఎం కేసీఆర్ వ్యతిరేక వైఖరిపై ప్రచారం కొనసాగిస్తామన్నారు.

అల్లుకుపోతున్న నిర్లక్ష్యం

పాపన్నపేట, న్యూస్‌టుడే: మండల పరిధి చిత్రియాల గ్రామానికి తాగు, గృహ వినియోగానికి నీటిని అందించేందుకు నిర్మించిన రక్షిత నీటి పథకం ట్యాంకు నిర్వహణలో అలక్ష్యం నెలకొంది. తాగునీటి వనరుల నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం పదేపదే సూచిస్తున్నా క్షేత్రస్థాయిలో యంత్రాంగం ఆ దిశగా దృష్టి సారించడం లేదు. పక్షం రోజులకోసారి ట్యాంకు శుభ్రం చేయడం, క్లోరినేషన్‌ను విధిగా చేయాలని ఉన్నా ఎక్కడా పక్కాగా అమలు కావడం లేదు. అందుకు నిదర్శనంగా చిత్రియాల గ్రామంలోని రక్షిత పథకం క్లోరినేషన్, శుభ్రం చేసే విషయాన్ని పక్కనపెడితే దట్టంగా తీగలు అల్లుకుపోయి సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.



ట్యాంకు పైభాగం వరకు అల్లుకుపోయిన తీగ

అభాసుపాలవుతోన్న హరితహారం

మెదక్ అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వం మొక్కల పెంపకానికి హరితహారం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టగా క్షేత్రస్థాయిలో కొందరి నిర్లక్ష్యంతో అభాసుపాలవుతోంది. మండలంలోని ఖాజిపల్లి గ్రామ ప్రధాన రహదారికి ఇరువైపులా నాటేందుకు తెచ్చిన మొక్కలను నాటకుండా వదిలేశారు. దీంతో అవి ఇలా పూర్తిగా ఎండిపోయి దర్శనమిచ్చాయి.



ఖాజిపల్లి దారిలో వదిలేసిన మొక్కలు

వాసవి, వనితా క్లబ్ కార్యవర్గం ఎన్నిక

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరానికి వాసవి, వనితా క్లబ్ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. స్థానిక వాసవీ మాత ఆలయంలో జరిగిన కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులుగా కాముని రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బొందుగుల లక్ష్మినారాయణ, కోశాధికారిగా శ్రీనివాస్, వనితా క్లబ్ అధ్యక్షురాలిగా కాముని రుక్మిణి, ప్రధాన కార్యదర్శిగా స్వరూప, కోశాధికారిగా వసంత ఎన్నికయ్యారు. అనంతరం కార్యవర్గ సభ్యులు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ జోనల్ ఛైర్మన్ గంజి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి వెంకట్ నారాయణ, బాధ్యులు శివనంది నారాయణ, పుండరీకం, కొండ శ్రీనివాస్, మత్స్యేంద్రనాథ్, వనజ, వింధ్య సంతోషి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



రాధాకృష్ణ, అధ్యక్షులు



లక్ష్మినారాయణ, కార్యదర్శి

ఎదగని చేపలు.. మత్స్యకారుల ఆందోళన

హవేలి ఘనపూర్, న్యూస్‌టుడే: నాసిరకం చేప పిల్లలను ప్రభుత్వం పంపిణీ చేసిందని మత్స్యకారులు వాపోయారు. ఈ మేరకు సోమవారం హవేలి ఘనపూర్ పెద్ద చెరువు వద్ద మత్స్యకారులు ఆందోళన చేశారు. ప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లలను చెరువులో వేసి నాలుగు మాసాలు గడుస్తున్నా ఆశించిన స్థాయిలో పెరగలేదన్నారు. కిలో ఉండాల్సిన చేపలు వంద గ్రాములు కూడా ఎదగలేదని తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్ 22న చెరువులో 1.30 లక్షల చేప పిల్లలను చెరువులో వదిలారు. ఇన్ని రోజులు గడచినా చేపలు ఎదగక పోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చెరువు నమ్ముకుని 56 మంది మత్స్యకారులు జీవిస్తుండగా, ప్రస్తుతం ఏం చేయాలో దిక్కుతోచడం లేదని వాపోయారు.



ఆందోళన చేస్తున్న మత్స్యకారులు



చిన్నగా ఉన్న చేపలు

576వ రోజు కొనసాగిన దీక్ష

వేములఘాట్ (తొగుట): మల్లన్నసాగర్ ముంపు గ్రామం వేములఘాట్‌లో సోమవారం రాయల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 576వ రోజు రిలే నిరాహార దీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ గ్రామాన్ని ముంపునకు గురిచేయడానికి ఎన్నో కుయుక్తులు పన్నుతోందన్నారు. తమ గ్రామాన్ని ముంపు నుంచి తప్పించేంత వరకు తమ పోరాటం ఆపమని తెలిపారు.

కొత్త వత్సరం... భక్తి పారవశ్యం


వనదుర్గమ్మ చెంతన భక్తుల సందడి


కోదండరామాలయంలో ప్రత్యేక పూజలు


కుంకుమార్చనలో..


చిట్కుల్ ఆలయంలో దర్శనానికి బారులు

పాపన్నపేట, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా మాత ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. ఎటు చూసినా జనమే కనిపించారు. కొత్త సంవత్సరం అన్ని విధాలా సంతోషాలతో సాగాలని జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నదీపాయలు, చెక్‌డ్యాంలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. రద్దీ అధికంగా ఉండటంతో దర్శనానికి చాలా సమయం పట్టింది. సంవత్సరమంతా సుఖసంతోషాలతో ఉండాలని, కోరిన కోరికలు తీర్చి, చల్లంగ చూడమ్మా దుర్గమ్మ తల్లి అంటూ భక్తులు వేడుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి దీవించారు.

చిన్నగొట్టిముక్క, శివ్వంపేట: జిల్లాలో ప్రసిద్ధి చెందిన శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్క గ్రామం చాకరిమెట్ల అడవిలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సహకార ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన భక్తులతో సందడి నెలకొంది. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. సత్యనారాయణ స్వామి వ్రత పూజలు చేపట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ భాస్కరరాయిణి ఆంజనేయశర్మ, ఈవో సార శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రధానపూజారి దేవదత్తశర్మ, పూజారులు దేవీప్రసాద్ శర్మ, ప్రభురాజ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగాయి.

చిట్కుల్, చిలప్‌చెడ్: ఆంగ్ల నూతన సంవత్సరం మొదటిరోజైన సోమవారం మంజీరా తీరాన చిలప్‌చెడ్ మండలం చిట్కుల్ గ్రామ శివారులో వెలిసిన చాముండేశ్వరీ అమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఉదయం నుంచి వాహన పూజలు పెద్ద ఎత్తున కొనసాగాయి. దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి దర్శనానికి గంటలకొద్దీ బారులుతీరారు. అర్చకులు అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. రద్దీ అధికంగా ఉండటంతో అమ్మవారికి కుంకుమార్చనలు, ఒడిబియ్యం సమర్పణకు ఎక్కువ సమయం పట్టింది. సాయంత్రం వరకు భక్తుల తాకిడి పెరుగుతూనే ఉంది.


మెదక్ చర్చి ఆవరణలో సందడి


చర్చిలో జరిగిన వేడుకల్లో భక్తులు

నిర్వాహకులు ప్రత్యేక దర్శనాలను సైతం నిలిపివేశారు. ఆవరణలో సరైన పార్కింగ్ స్థలం కేటాయించకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

తునికి (కౌడిపల్లి): కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని కౌడిపల్లి మండలం తునికి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. పూజారి శివప్ప ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగాయి. దేవస్థాన కమిటీ ఛైర్మన్ మల్లేశం, ధర్మకర్తలు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మెదక్ కలెక్టరేట్: కొత్త సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని కోదండరామాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రసిద్ధ మెదక్ చర్చిలో ఆదివారం రాత్రి, సోమవారం ఉదయం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రెసిబిటరీ ఇన్‌ఛార్జి రెవరెండ్ రాబిన్‌సన్ దైవ సందేశం ఇచ్చారు. నూతన సంవత్సరం కావడంతో చర్చి వద్ద భక్తుల కోలాహలం నెలకొంది. మధ్యాహ్నం నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు.

వర్గల్: కొత్త ఏడాది తొలిరోజున స్థానికంగా ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. తెలంగాణలో రెండో యాదగిరిగుట్టగా పేరొందిన నాచారంగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు పోటెత్తారు. భక్తులు స్వామి వారి దర్శనం కోసం గంటల తరబడి వరుసలో నిల్చున్నారు. తొందరగా దర్శన భాగ్యం కల్పించడానికి ఆలయ ఛైర్మన్ కొట్టాల యాదగిరి, ఈవో సుధాకర్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రధానార్చకులు కృష్ణమాచార్యులు, అర్చకులు జగన్నాథాచార్యులు స్వామివారికి విశేషాభిషేకాలు చేశారు.

వర్గల్: ప్రముఖ పుణ్యక్షేత్రం వర్గల్ విద్యాధరి ఆలయం సోమవారం కొత్త సంవత్సరం మొదటి రోజు భక్తులతో సందడిగా మారింది. క్షేత్రానికి హైదరాబాద్ జంటనగరాలతో పాటు సిద్దిపేట, మేడ్చల్, మెదక్, సంగారెడ్డి, యాదాద్రి తదితర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. క్షేత్రంవారు ఏర్పాటు చేసిన రెండు క్యూలైన్ల ద్వారా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో దర్శనానికి గంటల తరబడి వేచివుండాల్సి వచ్చింది. ప్రధానాలయంలో ఉదయం అమ్మవారికి అర్చకులు విశేషాభిషేకాలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మ ప్రత్యేక ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు.

చేర్యాల: నూతన సంవత్సరం సందర్భంగా దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయం స్వామివారి బ్రహ్మోత్సవాలను తలపించేలా భక్తులతో కిక్కిరిసిపోయింది. కోడాడ కోర్టు న్యాయమూర్తి ప్రియాంక సోమవారం కొమురవెల్లికి చేరుకొని 'మల్లన్న'ను దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు.

మోతీమాతకు జన హారతి

భారీగా తరలివచ్చిన భక్తజనం ● మొక్కులు తీర్చుకున్న మహిళలు


ఉత్సవాల్లో భాగంగా అలంకరించిన ఆలయం

జహీరాబాద్ అర్బన్: బంజారా సాంప్రదాయానికి ప్రతీకగా నిర్వహించే మోతీమాత జాతర మహోత్సవం సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. మొగడంపల్లి మండలంలోని ఉప్పర్‌పల్లి తండాలోని ఆలయంలో సోమవారం ప్రారంభమైన జాతర ఉత్సవం మంగళ, బుధవారాలు కొనసాగనుంది. జాతర ప్రారంభోత్సవం సందర్భంగా ధ్వజారోహణం, దేవతా ఆహ్వాన హోమం నిర్వహించారు. జాతరకు తెలంగాణ జిల్లాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన భక్తులు తరలిరానున్న సందర్భంగా ఆలయ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉత్సవంలో మొదటి రోజు అమ్మవారికి భక్తులు సంప్రదాయ వంటకాలు, భక్ష్యాలతో నైవేద్యాలు సమర్పించారు.

అలరించిన సంప్రదాయ నృత్యాలు

జాతర మహోత్సవంలో బంజారా మహిళల నృత్యాలు అలరించాయి. సంప్రదాయ గీతాలాపనతో బృందాలుగా ఏర్పడి డప్పుదరువుల మధ్య ఆడిపాడారు. అనంతరం భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అగ్నిగుండంలో టెంకాయలు, మోతీమాతకు ప్రీతిపాత్రమైన భక్ష్యాలను నైవేద్యంగా సమర్పించారు. ఆలయ ప్రాంగణంలోని ముడుపుల చెట్టుకు మహిళలు, యువతులు, యువకులు ముడుపులు కట్టి మొక్కుకున్నారు. గతేడాది మొక్కులు పూర్తయిన భక్తులు మాతకు బంగారు, వెండి కానుకలను సమర్పించారు.

అధికారుల ఏర్పాట్లు..: తెలంగాణ ప్రాంతంలోనే ఏకైక బంజారా జాతరగా గుర్తింపు పొందిన మోతీమాత ఉత్సవానికి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహిళల సౌకర్యార్థం మహిళా పోలీసులతో పాటు భారీగా పోలీసు బందోబస్తు, రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సహాయక శిబిరాలు ఏర్పాటు చేశారు. జహీరాబాద్ ఆర్టీసీ డిపో నుంచి జాతరకు ప్రత్యేక బస్సులు నడుపుతోంది. మద్యం అమ్మకాలపై నిఘా సారిస్తూ జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అబ్కారీ శాఖ ప్రత్యేకంగా గస్తీ నిర్వహిస్తోంది.


జాతరలో మహిళల సంప్రదాయ నృత్యం


హోమ గుండంలో నైవేద్యాలు సమర్పిస్తున్న భక్తులు

మెరిసిన ప్రఫుల్

☛ శ్రేయస్ కళాశాల ముందంజ ☛ స్ప్రైట్ ఈసీసీ కప్- 2017

ఈనాడు, హైదరాబాద్: సాయి ప్రఫుల్ (65 నాటౌట్; 38 బంతుల్లో 7x4, 1x6) రాణించడంతో స్ప్రైట్ ఈనాడు ఛాంపియన్ క్రికెట్ (ఈసీసీ) కప్-2017లో శ్రేయస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ముందంజ వేసింది. సోమవారం డానియెల్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో శ్రేయస్ కళాశాల 36 పరుగుల ఆధిక్యంతో వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలపై విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రేయస్ జట్టు 10 ఓవర్లలో ఒక వికెట్‌కు 107 పరుగులు చేసింది. బదులుగా వివేకానంద కళాశాల 10 ఓవర్లలో 4 వికెట్లకు 71 పరుగులే చేయగలిగింది. వేద డిగ్రీ కళాశాలకు వాకోవర్ లభించింది.



ఆదిల్ (3/5)

సతీశ్, నవీన్ విజృంభణ: సతీశ్ (4/4), నవీన్ (3/3) విజృంభించడంతో డానియెల్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల 89 పరుగుల ఆధిక్యంతో సిద్ధార్థ డిగ్రీ అండ్ పీజీ కళాశాలపై పైచేయి సాధించింది. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ కళాశాల 10 ఓవర్లలో 3 వికెట్లకు 103 పరుగులు చేసింది. విశాల్ (42; 24 బంతుల్లో 4x4) ప్రతిభ కనబరిచాడు. అనంతరం సిద్ధార్థ కళాశాల 8.1 ఓవర్లలో 9 వికెట్లకు 14 పరుగులే చేసింది. సతీశ్, నవీన్ 7 వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించారు.

సాయికుమార్ ఆల్‌రౌండ్ నైపుణ్యం: సాయికుమార్ (50; 23 బంతుల్లో 5x4, 3x6) ఆల్‌రౌండ్ నైపుణ్యం కనబరచడంతో ప్రసాద్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో గురునానక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 55 పరుగుల ఆధిక్యంతో మహాత్మ గాంధీ లా కళాశాలపై గెలుపొందింది. టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన గురునానక్ కళాశాల 10 ఓవర్లలో 4 వికెట్లకు 110 పరుగులు సాధించింది. బదులుగా మహాత్మ గాంధీ కళాశాల 10 ఓవర్లలో 6 వికెట్లకు 55 పరుగులు చేసింది. సాయికుమార్ (2/2) బౌలింగ్‌లోనూ రాణించాడు.



సాయి ప్రఫుల్ (65 నాటౌట్)

★ **సీనియర్స్:** ★ **ఎంఎల్ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్:** 63/6 (సాయినాథ్ 13, పార్థసాయి 11, అభిలాష్ 2/17, సాయికుమార్ 2/15, రవినాయక్ 2/13), **అరోరాస్ సైంటిఫిక్ టెక్నలాజికల్ రీసర్చ్ అకాడమీ:** 66/0 (సాయికుమార్ 24, అభిలాష్ 26), ★ **సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 71/8 (అభిలాష్‌కుమార్ 18, సాయివర్ధన్ 2/17, సాయికిరణ్ 2/9, రుఫుస్ 2/15), **సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల:** 46 (ధన్‌రాజ్ 14, ఆదిల్ 3/5, రవిచంద్ర 2/14, నవీన్ 2/3), ★ **లయోలా అకాడమీ:** 101/6 (సంజయ్ 29, మైకెల్ 16, కార్తీక్‌రెడ్డి 15, అశోక్ 3/18, సామంత్ 1/22, అఖిల్ 1/16), **మహాత్మ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 89/2 (మనీష్ 39, అభిలాష్ 19, కార్తీక్ 1/7, అన్వర్ 1/11), ★ **జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్:** 93/5 (ప్రణీత్ 17, హేమంత్ 12 నాటౌట్, వినీత్ 11), **శ్రీదత్త గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్:** 69 (రోహిత్ 19, కిరణ్ 2/8, వినీత్ 2/7, సచిన్ 2/12), ★ **శ్రీచైతన్య క్యాంపస్:** 50/6 (గంగేష్ 13, హరేందర్ 2/12), **శ్రీదత్త ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ సైన్స్:** 51/3 (శివుడు 24 నాటౌట్, రిజ్వాన్ 2/10), ★ **అవంతి కళాశాల:** 67/5 (బీర్బల్ 21, సల్మాన్ 16, విష్ణు 2/9), **ఓయూ కాలేజ్ ఆఫ్ లా:** 64 (దేబాంషు 19, పాండు 3/8, సల్మాన్ 3/9), ★ **స్ఫూర్తి డిగ్రీ కళాశాల:** 97/7 (వరుణ్‌రెడ్డి 15, సందీప్ 14, నిసార్ 2/15, రవితేజ 2/18), **ఐఎస్ఓ డిగ్రీ కళాశాల:** 71/6 (రవితేజ 23, వరుణ్‌రెడ్డి 2/16), ★ **గురునానక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 110/4 (సాయికుమార్ 50, అక్షయ్ 15, భరతేందు 10, వినాయక్‌రావు 1/28), **మహాత్మ గాంధీ లా కళాశాల:** 55/6 (అల్తాఫ్ 12, మోహనకృష్ణ 11 నాటౌట్, సాయికుమార్ 2/2, రాహుల్ 1/3), ★ **భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 103/3 (విశాల్ 42, నవీన్ 29, సాయికుమార్ 1/22), **సిద్ధార్థ డిగ్రీ అండ్ పీజీ కళాశాల:** 14/9 (సతీశ్ 4/4, నవీన్ 3/3, సాయికిరణ్ 1/0), ★ **శ్రేయస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్:** 107/1 (సాయి ప్రఫుల్ 65 నాటౌట్, చైతన్య 18, నరేశ్‌యాదవ్ 1/15), **వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల:** 71/4 (ఫణీంద్ర 18 నాటౌట్, రంజిత్ 1/3, విజయ్‌కాంత్ 1/7), ★ **అర్జున్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్:** 55/3 (రాజు 19 నాటౌట్, భరత్ 1/3), **వెస్లీ పీజీ కళాశాల:** 56/3 (అక్షయ్ 27 నాటౌట్, ప్రవీణ్ 2/14)



శ్రేయస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు గెలుపు సంబరం



వెస్లీ పీజీ కళాశాల విజయోత్సాహం

వన్యప్రాణుల గణన

(మొదటి పేజీ తరువాయి) పందులు, నల్లమచ్చల కుందేలు, ముంగిస, నక్షత్ర తాబేళ్లు, పలు రకాల పాములు, వాలుగ, మర్నాగి, కోతులు ఎక్కువగా ఉన్నాయి. జింకల సంతతిని వృద్ధి చేసే లక్ష్యంతో ప్రత్యేకంగా రెండు ప్రత్యుత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేశారు.

బీట్ యూనిట్‌గా...

జిల్లా 84 అటవీ బీట్‌లు ఉండగా.. బీట్‌ను యూనిట్‌గా చేసి వన్యప్రాణుల గణన చేపట్టనున్నారు. వేటాడే జంతువులు, సాదు జంతువులు ఎన్నున్నాయనేది వేర్వేరుగా లెక్కిస్తారు. ఈనెల 22 నుంచి 29వ తేదీ వరకు జిల్లాలోని అటవీ ప్రాంతంలో ప్రక్రియ చేపట్టనున్నారు. కొన్ని కిలోమీటర్ల మేర నడుచుకుంటూ వెళ్లి శాస్త్రీయ విధానంలో వన్యప్రాణులను లెక్కిస్తారు. ఇందుకోసం స్నేక్ సొసైటీకి చెందిన 40 మంది సభ్యుల సహకారం తీసుకొంటున్నట్లు అధికారులు వివరించారు.

ప్రధాన రహదారులకు పచ్చదనం సొబగులు

(మొదటి పేజీ తరువాయి) మనోహరాబాద్, చేగుంట, వెల్దుర్తి మండలాల పరిధిలో 40 కిలోమీటర్లు, మెదక్-చేగుంట మార్గంలో 22 కిలోమీటర్లు, నర్సాపూర్-తూప్రాన్ రహదారిలో 19 కిలోమీటర్ల మేర మొక్కలు నాటాలని నిర్ణయించారు. ఒక కిలోమీటరుకు 400 మొక్కల చొప్పున నాటనున్నారు. త్వరగా ఏపుగా ఎదిగి పచ్చదనంతోపాటు, ఆకర్షణీయమైన పువ్వులతో ఆకట్టుకునే గుల్‌మోహర్, నీడనిచ్చే వేప, రావి మొక్కలను నాటనున్నారు. మార్చి వరకు ఎంపిక చేసిన అన్ని మార్గాల్లో మొక్కలు నాటించనున్నట్లు జిల్లా అటవీశాఖ అధికారిణి పద్మజారాణి తెలిపారు. ట్రీగార్డులతోపాటు, ఎండిపోకుండా నీరు పోసే ఏర్పాటు చేస్తామన్నారు.

ఇక నేరుగా ఫిర్యాదు..!

(మొదటి పేజీ తరువాయి) తీరుపై విద్యార్థులు ఏకరవు పెడుతున్నారు.

రోజులో 12 గంటల పాటు..

సమాచార కేంద్రాల్లో భాగంగా ఆయా విద్యాలయాలకు ల్యాండ్‌లైన్ ఫోన్ సౌకర్యం కల్పించనున్నారు. సమాచార కేంద్రం రోజుకు 12 గంటల పాటు పని చేయనుంది. సమస్యను నేరుగా ఫోన్‌లో చెబితే హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయంలో రికార్డు అవుతుంది. దీంతో సమస్య పరిష్కారానికి అవకాశం ఉంటుంది. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లవచ్చు. కేంద్రాలను వీలైనంత త్వరగా ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో

ఇద్దరి దుర్మరణం

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: సంగారెడ్డి గ్రామీణ ఠాణా పరిధిలో రెండు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనల్లో ఇద్దరు దుర్మరణం చెందారు. గ్రామీణ ఎస్సై యాదవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. . హైదరాబాద్ బస్సు కోసం వేచి చూస్తుండగా సంగారెడ్డిలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రసూల్‌హుసేన్ అక్కడికక్కడే మరణించారు. ఆయన కుమారుడు కుమారుడు అఫ్సర్ హుసేన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రసూల్ హుసేన్

● కంది మండలం కవలంపేట శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో యువకుడు దుర్మరణం చెందారు. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. గ్రామీణ ఎస్సై యాదవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పుల్కల్ మండలం వెండికోల్ గ్రామానికి చెందిన తలారి వీరేశం (30) పటాన్‌చెరు నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా కవలంపేట శివారులోకి రాగానే ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోయాడు. అక్కడికక్కడే మరణించారు. ఆయన భార్య జ్యోతి ఫిర్యాదుతో పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



వీరేశం మృతదేహం

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫారంరేటు	96–00	96–00
రిటైల్	111–00	116–00
డ్రెస్డ్	155–00	168–00
స్కిన్‌లెస్	183–00	197–00

వెన్‌కాబ్: 9849219870
సుగుణ: 9346589121

24×7

(మొదటి పేజీ తరువాయి) రోజుకు 7 మిలియన్ యూనిట్లు అవసరమవుతోంది. మెదక్ జిల్లాలో సుమారు 5 మిలియన్ యూనిట్ల వాడకం జరుగుతోంది. గతంతో పోలిస్తే రెట్టింపు స్థాయిలో వినియోగం పెరిగినట్లు విద్యుత్తురంగ నిపుణులు చెబుతున్నారు. దీనికి తోడు సుమారుగా 2లక్షలకు పైగా కనెక్షన్‌లకు ఉన్న ఆటోమెటిక్ స్టార్టర్ వల్ల విద్యుత్తు ఉన్నంత సేపు మోటర్లు నడుస్తున్నాయి. అనవసరంగా విద్యుత్తు వినియోగంతోపాటు నీటి వృథా పెరిగింది. ఆటోస్టార్టర్ తొలగించాలంటూ అటు వ్యవసాయ, ఇటు విద్యుత్తు శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారు. ఈ ప్రక్రియతో రైతుల్లో చైతన్యం వస్తే మున్ముందు సాగుకు మేలు చేకూరనుంది.

పడిపోతున్న 'మట్టం'..

ఇరు జిల్లాల్లో వర్షభావ పరిస్థితుల కారణంగా ఈసారి భూగర్భజల మట్టంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సిద్దిపేట జిల్లాలో ఇప్పటికే సగటున 16 మీటర్ల లోతుకు నీటి జాడలు చేరుకున్నాయి. మెదక్ జిల్లాలోనూ 14 మీటర్ల మేర నీటి ఆశలు అడుగంటాయి. ఇప్పటికే రబీలో ఇరు జిల్లాల్లో వరి పంట ఎక్కువగా సాగు చేసేందుకు అన్నదాతలు సిద్ధమయ్యారు. దీంతో రేయింబవళ్లు నీటిని తోడితే పంట చివరి కల్లా వాడకం విషయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశముంది. సిద్దిపేట జిల్లా ములుగులో ఇప్పటికే 32 మీటర్ల లోతుకు నీరు చేరుకుంది. ఇప్పుడే ఇలా ఉంటే రానున్న వేసవిలో కష్టాలు తప్పేలా లేవని స్థానికులు వాపోతున్నారు. ఇదే తరహాలో మెదక్ జిల్లాలోని మనోహరాబాద్ మండలంలో నీటి ఆశలు గల్లంతవుతున్నాయి. అందుకే ఇప్పటి నుంచే భూగర్భజలాల సంరక్షణ దిశగా నడుంబిగించాలి. పొదుపు చర్యలు పక్కాగా పాటిస్తే అటు నీటి వృథా అరికట్టడం.. ఇటు నిరంతరాయంగా అందించే విద్యుత్తు వాడకం విషయంలో అప్రమత్తంగా ఉంటే ఇరు జిల్లాలకు ప్రయోజనం చేకూరనుంది.









ఈనాడు, హైదరాబాద్


నగరంలో పండ్ల వినియోగం భారీగా పెరుగుతోంది. టోకునే కాకుండా చిల్లరగానూ ఎక్కువ మంది కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఒకప్పుడు ఎక్కడో ఒక చోట వీటి స్టాళ్లు కన్పిస్తే.. నేడు ఏ గల్లీలో చూసినా పండ్లు విక్రయించే చిల్లర వ్యాపారులు కనిపిస్తున్నారు. ఆరోగ్యంపై స్పృహ పెరగడం వీటి అమ్మకాలు ఊపందుకోవడానికి ఒక కారణం.

దేశవాళితో పాటు విదేశీ రకాలు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి. ఇవి ఒకప్పుడు పెద్దపెద్ద వాణిజ్య కేంద్రాల్లో కన్పించేవి. ప్రస్తుతం వాటిని దాటి ఇళ్ల ముంగిట తోపుడు బండ్లపైనా దర్శన మిస్తున్నాయి. గతంతో పోల్చితే ధరలు దిగి రావడం ఇందుకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు.

ఆరోగ్య 'ఫలం' ప్రాప్తిరస్తు

✦ నిత్యం 12 వేల టన్నుల వినియోగం ✦ విదేశీ పండ్లపై నగర వాసుల మక్కువ ✦ వాణిజ్య కేంద్రాలను దాటి తోపుడు బండ్లపైనా అమ్మకాలు

అమెరికా స్ట్రాబెర్రీ... న్యూజిలాండ్ కివి... వాషింగ్టన్ ఆపిల్.. కాలిఫోర్నియా ద్రాక్ష.. ఆస్ట్రేలియా లియన్ పియర్.. డ్రాగన్.. ఎడారి దేశాల ఖర్జూరాలు.. ఇలా అనేక రకాల విదేశీ పండ్లు ప్రస్తుతం భాగ్యనగర సందు సందుల్లోనూ దర్శనమిస్తున్నాయి. విదేశీ రకాలైన జామ, బొప్పాయి, హిమాచల్‌ప్రదేశ్, కాశ్మీర్ ఆపిల్, దానిమ్మ, నేల పనస, కర్బూజ తదితర రకాలు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. అన్ని రకాల రుచులను ఆస్వాదించడానికి భాగ్యనగర వాసులు ఆసక్తి చూపుతున్నారు. కివీ, స్ట్రాబెర్రీ లాంటి విదేశీ రకాలను ఇళ్ల వద్దకు తెచ్చి విక్రయిస్తుండటం విశేషం. ఆరోగ్యవంతులైనా... అనారోగ్యంతో బాధపడే వారైనా పండ్లను తినవచ్చు. కొన్నిటిలో పీచు పదార్థం ఎక్కువ ఉండటం వల్ల మలబద్ధక సమస్య ఉండదు. మరికొన్ని రకాలు అధిక రక్తపోటును నియంత్రిస్తాయి. అధిక బరువుతో ఇబ్బంది పడే వారు పండ్లను తీసుకోవడం వల్ల బరువును తగ్గించుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.



భారీగా పెరిగిన దిగుమతులు..

ఇటీవల నగరంలో విదేశీ స్వదేశీ రకాల పండ్ల దిగుమతులు భారీగా పెరిగాయని కొత్తపేట పండ్ల మార్కెట్ వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. సీజన్‌లో కేవలం భాగ్యనగరంలో 12 వేల టన్నుల వరకు అన్ని రకాల వినియోగం ఉంటోంది. నగరం నుంచి ఇతర ప్రాంతాలకు అదే మొత్తంలో వినియోగం అవుతున్నాయి. ఇటీవల విదేశీ ఫలాలకు డిమాండ్ పెరుగుతున్నా.. దేశవాళి రకాలకు కూడా ఎక్కువ ఆదరణ లభిస్తోంది. విదేశీ రకాల కంటే ధర అందుబాటులో ఉండటంతో అన్ని వర్గాల వారు తినగలుగుతున్నారు. ఈ కాలంలో ఎక్కువగా వచ్చే ఆపిల్, ద్రాక్ష, బత్తాయి. నేలపనస, బొప్పాయి, జామ తదితర రకాలు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి. ప్రస్తుతం వివిధ రకాల విదేశీ పండ్లు 8-12 వేల పెట్టెలు మార్కెట్‌కు దిగుమతి అవుతున్నాయి. గతంలో ఈ సంఖ్య 4-5 వేల పెట్టెలే. ధరలు తగ్గడం వల్ల మధ్య, దిగువ తరగతి వారు కొనుగోలు చేస్తున్నారు. ఒకటి రెండేళ్ల కిందట ఒక్కో కివీ పండు రూ.40 వరకు ధర పలికేది. నేడు అది రూ.10-12లోపే లభిస్తోంది. డ్రాగన్ పండు ఒక్కొక్కటి రూ.120 వరకు విక్రయించే వారు. నేడు రూ.50-60లోపే అమ్ముతున్నారు. గ్రీన్ ఆపిల్ కేజీ రూ.350 నుంచి తగ్గి నేడు రూ.200లోపే లభిస్తున్నాయి.

ఎక్కడ నుంచి వస్తున్నాయంటే..

చైతన్యపురి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే అతి పెద్దదైన గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ విదేశీ పండ్లకు పెట్టింది పేరు. నెదర్‌లాండ్స్ యూఎస్, చైనా, కెనడా, ఆస్ట్రేలియాలకు చెందిన వివిధ రకాలను ఇక్కడ హోల్‌సేల్ ధరలకు కొనుగోలు చేసి రిటైల్ వ్యాపారులు నగరంలోని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు.



● **గ్రీన్ ఆపిల్..** దీనికి ఇటీవల ఆదరణ పెరిగింది. నెదర్‌లాండ్స్, కెనడా, చైనా నుంచి ఇక్కడి హోల్‌సేల్ వ్యాపారులు దిగుమతి చేసుకుంటారు. నెలకు 10 వేల పెట్టెలు ఇక్కడికి దిగుమతి చేసుకుంటున్నారు. సిమ్లా నుంచి కూడా గ్రీన్ ఆపిల్ వస్తుంది



● **ఆపిల్..** ప్రధానంగా కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌ల నుంచి ఎక్కువగా వచ్చే ఆపిల్‌తో పాటు యూఎస్, చైనాకు చెందినవి కూడా ఇక్కడ లభ్యమవుతున్నాయి. స్వదేశీ, విదేశీ రకాల ధరల్లో కొంత వ్యత్యాసం ఉంటుంది. కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌లకు చెందిన ఆపిల్ పెట్టె (60-100 పండ్లు) సీజన్‌లో ధర రూ.1200 నుంచి 2వేల వరకు ఉంటే విదేశీ రకాల పెట్టె రూ.3వేల వరకు అమ్ముడుపోతోంది.



● **కివి..** యూఎస్, కెనడా, నెదర్‌లాండ్స్ ప్రాంతాల నుంచి వచ్చే కివి పండ్లకు గిరాకీ బాగా ఉంటోంది. 15 కిలోల పెట్టె ధర రూ.1000 వరకు పలుకుతోంది.



● **పియర్స్‌లో ఆకుపచ్చ, ఎరుపు రకాలు..** వీటిలో విదేశీ రకం కెనడా నుంచి దిగుమతి అవుతున్నాయి. స్వదేశీ రకం సిమ్లా నుంచి ఎక్కువగా వస్తున్నాయి. ఆకుపచ్చ, ఎరుపు రకాల్లో ఇవి ఆకట్టుకుంటున్నాయి. ఈ రెండింటికి ఆదరణ ఉంది. 32 పండ్లు ఉండే పెట్టె విదేశీ రకం అయితే రూ.2వేలు, స్వదేశీ రకం రూ.15 వందల వరకు అమ్ముడుపోతున్నాయి.



● **సంత్రాలు..** కెనడా, చైనా, నెదర్‌లాండ్స్ నుంచి వస్తున్నాయి. ఈ రకాలు ఎక్కువగా జూస్‌కు వినియోగిస్తారు. విదేశీ కావడంతో ధర ఎక్కువే 10 కిలోల పెట్టె ధర రూ.2వేల వరకు ఉంది. దేశవాళి రకాలు మహారాష్ట్ర, కర్నాటక నుంచి వస్తాయి. ధర విదేశీ రకంతో పోలిస్తే సగాని కంటే తక్కువే.



పోషకాలు.. ఔషధ గుణాల సమ్మేళనం...

ప్రతి పండు పోషకాల సమ్మేళనమే. ఆయా సీజన్‌లో వచ్చే ఫలాలను తినడం ఎంతో మేలని పౌష్టికాహార నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని రకాల పండ్లు రోగాలను నయం చేస్తాయి. అధిక రక్తపోటు, అల్జీమర్స్ లాంటి జబ్బులకు ఔషధాలుగా పనిచేస్తాయని చెబుతున్నారు.



● విటమిన్ సి, కె., రకరకాల పోషకాలతో నిండిన దానిమ్మ, జామ వంటి సీజనల్ పండ్లు శరీరంలోని రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.

● జామపండులోని పీచు పదార్థం వల్ల మలబద్ధకం ఉత్పన్నం కాదు. జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు దోహదం చేస్తుంది. ఇది శరీర బరువును నియంత్రిస్తుంది. ఈ పండును తీసుకోవడం కడుపు నిండిన భావన కలుగుతుంది. సరైన పోషకాలు అందుతాయి. దీంతో ఇతర ఆహారం తక్కువగా తీసుకోవడం వల్ల అధిక బరువు సమస్య తగ్గుతుంది. ఏ విటమిన్ ఉండటం వల్ల కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.



● దానిమ్మలో పొటాషియం, ఏ, సి, బి6 విటమిన్లు, ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు రొమ్ము, ప్రొస్టేట్ ఇతర కేన్సర్లు రాకుండా నివారిస్తాయి. గర్భిణులు దానిమ్మ పండ్లు తీసుకుంటే శిశువు ఎదుగుదలకు ఉపకరిస్తుంది. కాలేయ సమస్యలు నివారిస్తుంది. దానిమ్మ వివిధ రకాల అలెర్జీలను నియంత్రణలో ఉంచుతుంది.

● నేరేడు పండులో కాల్షియం, ఐరన్, పొటాషియం, విటమిన్ సి అధికంగా ఉండటం వల్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వ్యాధి నిరోధక శక్తి పెంచడటంతోపాటు కళ్లు, చర్మ సౌందర్యానికి మంచివి. శరీరంలో హిమోగ్లోబిన్ శాతం పెంచడానికి ఇవి దోహదం చేస్తాయని అధ్యయనంలో తేలింది. అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి నేరేడు పండ్లు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు.

● బొప్పాయిలో ఉండే పీచు పదార్థం చెడు కొలెస్ట్రాల్‌తో పాటు పెద్దపేగు కేన్సర్ ముప్పును తప్పిస్తుంది. వీటిలో సి, ఎ విటమిన్లు ఉంటాయి. ఇందులో ఉండే బీటా కెరోటిన్ వ్యాధి నిరోధక శక్తిని ఇనుమడింపజేస్తుంది. కంటి ఆరోగ్యానికి మేలుచేస్తుంది.

● అన్ని ఫలాల కంటే చౌక అరటి పండు. దీనిలో తక్షణం శక్తిని ఇచ్చే గుణం ఉంటుంది. కాలంతో పని లేకుండా అన్ని సీజన్లలో ఇవి దొరుకుతాయి. యాంటీ ఆక్సిడెంట్లుతోపాటు విటమిన్లు, మినరల్లు పుష్కలంగా ఉంటాయి. 100 గ్రాముల అరటి పండులో 90 కాలరీల శక్తి, 10 గ్రాముల పీచు, 12 గ్రాముల చక్కెర లభిస్తుంది. జీవక్రియలకు ఉపయోగపడే పోషకాలతోపాటు కాల్షియం, ఐరన్ ఉంటుంది. రక్తపోటును నియంత్రించి గుండె పనితీరును మెరుగు పరుస్తుంది.



ఆసక్తి పెరిగింది..

- క్రాంతి ప్రభాత్‌రెడ్డి, విదేశీ పండ్ల హోల్‌సేల్ వ్యాపారి



గతంతో పోల్చితే ప్రతి రోజు ఏదో ఒక పండు తినాలనే ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆపిల్, కివి, పియర్స్‌తో పాటు మరిన్ని విదేశీ రకాల వైపు మొగ్గు చూపుతున్నారు. మందులకు పెట్టే ఖర్చుకంటే విటమిన్లు ఇచ్చే పండు తింటే మేలనే తపనతో కొనడానికి వినియోగదారులు వెనకాడడం లేదు. ముఖ్యంగా పిల్లలకు నిత్యం పండ్లు తినిపిస్తున్నారు.

అన్ని రకాలు కొంటున్నారు...

- సయ్యద్ అఫ్సర్, హోల్‌సేల్ వ్యాపారి



స్వదేశీ, విదేశీ రకాలు కొంటున్నారు. సీజన్‌లో ధరలు కొంత తక్కువగా ఉండటంతో ఎక్కువగా కొంటారు. మిగతా రోజుల్లో కొంత డిమాండ్ తక్కువే. అధిక ధరల వల్ల తక్కువగా కొంటారు. గతంతో పోలిస్తే దేశవాళి రకాలైన ఆపిల్, బత్తాయి, జామ, సంత్రా, దానిమ్మ ఇలా ఏదో ఒకటి ఇంటిల్లిపాదీ తింటున్నారు. దీంతో పండ్లకు ఇటీవల ఆదరణ ఎక్కువైంది.

విదేశీ పండ్లలో.. పోషకాలు భలే...

● **కివి:** ద్రాక్షలాగానే ఇది తీగకు వేలాడే పంట. పులుపు తీపి కలిగిన రుచి ఉంటుంది. విటమిన్ సి, కె, ఇ అధికంగా ఉంటాయి. ఔషధ గుణం సంపన్నం.

● **ప్లమ్:** చూడటానికి చిన్న ఆపిల్, చిన్న సైజు టమాటాలా కనిపిస్తుంది. పెద్ద రేగు పండు సైజులో ఉంటుంది. ఇందులో క్యాల్షియం, సి, బి విటమిన్లు, మెగ్నీషియంతోపాటు ఇతర పోషకాలు ఈ పండులో మెండుగా ఉంటాయి. ఫైబర్ వల్ల జీర్ణశక్తి పెంచుతుంది.

● **డ్రాగన్:** క్యాబేజీ సైజులో పైకి గులాబి రంగులో ఉండే ఈ పండుకు దళసరి తొక్క ఉంటుంది. లోపల ఎక్కువగా తెలుపు, కొన్ని ఎరుపు రంగులో కనిపిస్తాయి. చిన్న గింజలు ఉంటాయి. విటమిన్ సి, ఫాస్పరస్, కాల్షియం, ఫైబర్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. వ్యాధి నిరోధక శక్తితోపాటు కేన్సర్లను నియంత్రిస్తుంది.

● **చెర్రీ:** ఇవి నగరానికి అధికంగా దిగుమతి అవుతుంటాయి. ఇందులో కార్బొహైడ్రేట్లు, షుగర్స్, విటమిన్ సి, పొటాషియం పుష్కలంగా లభిస్తాయి.

● **స్ట్రాబెర్రీ:** విదేశాలతోపాటు మన వద్ద కూడా ఇది పండుతుంది. ఇందులోనూ విటమిన్ సి, కాల్షియం అధిక స్థాయిలో ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి.

మైనపు పూత, కార్బైడ్‌లతో జాగ్రత్త...

చాలా విదేశీ పండ్లను విదేశాల నుంచి రప్పిస్తున్నారు. ఆపిల్‌ను పలు దేశాల నుంచి నేరుగా ముంబయి నౌకాశ్రయానికి దిగుమతి చేస్తున్నారు. అక్కడ శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసి దేశంలోని ఇతర నగరాలకు పంపుతున్నారు. అమెరికా నుంచి ఆపిల్స్ హైదరాబాద్ మార్కెట్‌కు రావాలంటే తక్కువలో తక్కువ 40 రోజులు పడుతుంది. ఈ నేపథ్యంలో తాజాదనం కాపాడడానికి మైనం(వ్యాక్స్) పూత పూస్తున్నారు. ఇది మరీ ఎక్కువైతే అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తొక్క తీయకుండా నేరుగా తినే ఏ పండ్లు అయినా సరే బాగా శుభ్రం చేసిన తర్వాత తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. నల్లా నుంచి ధారగా పడుతున్న నీటి కింద ఉంచి బాగా కడిగితే మైనపు పూతతోపాటు రసాయన అవశేషాలు లేకుండా చేసుకోవచ్చు. విదేశాల నుంచి వస్తున్న పండ్లను కొని తినాలంటే దుకాణం నుంచి తెచ్చాక తినే వరకు చాలా భద్రంగా కాపాడాలి. 2 డిగ్రీల ఉష్ణోగ్రత లోపు నిల్వ చేయాలి. ఏ మాత్రం ఆలస్యమైనా వాటిపై ఉన్న మైనపు పూత కరిగి త్వరగా పాడయ్యేందుకు ఆస్కారం ఉంది. మామిడి పండ్ల సీజన్‌లో వాటిని ఎక్కువగా మగ్గించడానికి కార్బైడ్ వినియోగిస్తుంటారు. శరీర అవయవాలను ఇది తీవ్రంగా దెబ్బ తీస్తుంది. అయితే ప్రస్తుత రకాల్లో దీనిని వినియోగించడం తక్కువ. మైనపు పూత విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలి.

ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి...

● పండ్లలో సహజంగానే ఫ్యాట్, సోడియం, కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ అసలు ఉండదు. అతి ప్రధానమైన పోషకాలు లభిస్తాయి. వివిధ రోగాలతో బాధపడే వారికి పండ్లు తినాలని వైద్యులు సూచిస్తుంటారు.

● అరటి పండ్లు, కమలాల్లో పొటాషియం అధిక స్థాయిలో లభ్యమవుతుంది. ఇది ఎక్కువగా ఉన్నవి తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.

● పండ్లలోని పీచు పదార్థాల వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ప్రమాణాలు నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల గుండె జబ్బుల బారిన పడే ముప్పు తగ్గుతుంది. జీర్ణక్రియకు సహాయపడి మలబద్ధకం రాదు.

● సి విటమిన్ శరీరంలోని కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. గాయాలు తొందరగా మానేలా చేస్తుంది. దంతాలను, చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది.

గడ్డిఅన్నారం మార్కెట్ కళకళ...

గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్‌కు వివిధ రాష్ట్రాల నుంచి రకరకాల పండ్లు విక్రయానికి తేవడంతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విరివిగా వస్తాయి. ఆపిల్, బత్తాయి, సంత్రా, దానిమ్మ, జామ, సపోట, పైనాపిల్, ద్రాక్ష దిగుమతి అవుతున్నాయి. మహారాజ రకం ఆపిల్‌పై ఎక్కువ మంది ఆసక్తి చూపుతుంటారు. దానిమ్మలో గణేష్, బేదా రెండు రకాలు వినియోగదారులను ఆకట్టుకుంటాయి. ఇప్పుడిప్పుడే ద్రాక్ష పంట చేతికందడంతో మార్కెట్‌కు వస్తోంది. గింజ లేని ద్రాక్షకు మంచి డిమాండ్ ఉంది. ఇది హోల్‌సేల్ కావడంతో వినియోగదారులకు నేరుగా కొనుగోలు చేసుకునే అవకాశం ఇక్కడ లేదు. నలుగురు కలిసి వారికి కావాల్సిన పండ్ల రకాలు ఒకటి రెండు పెట్టెల చొప్పున కొనుగోలు చేసుకుని విడివిడిగా పంచుకుంటారు.

అలర్జీలు ఉంటే.. 'అవి' తినొద్దు

-డాక్టర్ రమణప్రసాద్, శ్వాసకోశ వ్యాధి నిపుణులు, కిమ్స్



సాధారణ జలుబు నుంచి కాపాడుకోవడానికి నిమ్మజాతి పండ్లు నిమ్మకాయ, బత్తాయి, ఆరెంజ్, ఉసిరి కాయ మంచిది. వీటిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెంచుతుంది. తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులైన బ్రాంకైటీస్, అలర్జిక్ బ్రాంకైటిస్, ఆస్తమా ఉన్న వారు వీటిని తీసుకుంటే మాత్రం కొందరిలో సమస్య పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి శ్వాసకోశ అలర్జీలు ఉన్నవాళ్లు ఈ రకాల పండ్లకు దూరంగా ఉండటమే మంచిది. కొందరు అప్పటి వరకు మంచిగా ఉన్నా సరే... ఈ రకాల పండ్లు తిన్నా, జ్యూస్ తాగినా.. కొంత సేపటికి ఒక్కసారిగా గొంతులో నస, దగ్గు, జలుబు, ముక్కు కారడం తదితర ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇలాంటి వారు వాటి జోలికి వెళ్లకుండా ఉండటమే మేలు. సీతాఫలం కూడా ఆస్తమా ఉన్నవారిలో సమస్యను ఎక్కువ చేస్తుంది. సాధారణంగా ఆపిల్, బొప్పాయి, సపోటా, దానిమ్మ పండ్లు అలర్జీలకు గురి చేయవు. ఇవి తినవచ్చు. ముఖ్యంగా శీతాకాలంలో పండ్లను ఫ్రిజ్‌లో పెట్టకుండా శుభ్రంగా కడిగి తీసుకోవాలి. సిట్రస్ అధికంగా ఉండే వాటిని ఖాళీ కడుపుతో తింటే ఎసిడిటీ పెరిగి ఆస్తమా తీవ్రతకు కారణమవుతుంది. బెర్రీ పండ్లు కూడా అలర్జీలకు కారణమవుతాయి.

కిడ్నీ రోగులు వీటికి దూరంగా ఉండాల్సిందే..

-డాక్టర్ శ్రీభూషణ్‌రాజు, సీనియర్ నెఫ్రాలజిస్టు, నిమ్స్



కిడ్నీ సమస్యలతో బాధపడే వారు ఆపిల్, బొప్పాయి తప్ప అన్ని రకాల పండ్లకు దూరంగా ఉండటమే మేలు. ఎందుకంటే పండ్లలో పొటాషియం శాతం ఎక్కువగా ఉంటుంది. ఆరోగ్యవంతమైన వ్యక్తుల్లో ఇది అవసరం. అదే కిడ్నీ వ్యాధి ఉన్నవారిలో పొటాషియంను మూత్రపిండాలు వడ పోయలేవు. ఫలితంగా రక్తంలో పేరుకు పోతుంది. దీంతో గుండె పనితీరుపై ప్రభావం పడుతుంది. పుచ్చకాయ, దానిమ్మ, అరటి, మామిడి పండ్లు, సపోటాల్లో ఎక్కువగా పొటాషియం ఉంటుంది. వీటికి దూరంగా ఉండాలి. అధిక రక్తపోటు ఉన్నవాళ్లు ఎక్కువ పండ్లు తీసుకోవాలి. కాల్షియం, పొటాషియం ఉన్నవి తీసుకోవడం వల్ల రక్త నాళాలు బాగా పనిచేస్తాయి. 5-10 శాతం బీపీ తగ్గించుకోవచ్చు. నిత్యం వ్యాయామం, పండ్లు తీసుకోవడం వల్ల బీపీని నియంత్రణలో పెట్టుకోవచ్చు. మధుమేహం ఉన్నవాళ్లు అన్ని రకాల పండ్లు మితంగా తినొచ్చు. అయితే భోజనంతో పాటు తినకూడదు. భోజనంలో చాలా కేలరీలు ఉంటాయి. శరీరంలో సుగర్ స్థాయి పెంచుతాయి. స్నాక్స్, అల్పాహారం సమయంలో వీటిని తీసుకోవాలి. ఒక్కసారిగా ఎక్కువగా తీసుకోకూడదు.

కదలరు.. మెదలరు!



శారీరక చురుకుదనం తగ్గిపోతున్న చిన్నారి లోకం

సర్వేలో ఏం తేలిందంటే

నగరంలోని పలు విద్యాలయాల్లో 6 నుంచి 10 ఏళ్ల వయసున్న ప్రాథమిక విద్యార్థులపై ఈ సర్వే జరిగింది. 57 శాతం మంది చిన్నారులు సాధారణ బరువులోనే ఉన్నారు. 9.8 శాతం అధిక బరువుతో బాధపడుతుండగా 17 శాతం మంది ఊబకాయులుగా తేలింది. ఇందులో అమ్మాయిలు 66 శాతం సాధారణ బరువుతో ఉండగా.. అబ్బాయిలు 46 శాతం మాత్రమే వయసు, ఎత్తుకు తగ్గ బరువుతో ఉన్నారు. అబ్బాయిల్లో 11 శాతం ఉండాల్సిన బరువుకంటే ఎక్కువ ఉండగా.. 20.3 శాతం ఊబకాయంతో ఉన్నారు. అమ్మాయిల్లో 8.8శాతం మంది బరువు ఎక్కువగా ఉండగా, 14.7శాతం ఊబకాయులున్నారు.

ఈనాడు – హైదరాబాద్

ఇంటి ముందుకే ఆటో వచ్చి పాఠశాలకు పిల్లలను తీసుకెళ్తుంది.. లేదా తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరు కారులోనో, ద్విచక్రవాహనం పైనో బడికి తీసుకువెళ్లి దింపుతుంటారు.. ఇక విద్యాలయాల్లో ఎక్కడా క్రీడా మైదానాలు ఉండవు. ఒకవేళ ఉన్నా ఆ దిశగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుంచి ప్రోత్సాహం కరవు. వెరసి బాల్యం బండబారిపోతోంది. కదలని, మెదలని రీతిలో తయారవుతోంది. ఇలా పెరిగి పెద్దయ్యాక యుక్త వయసులోనే అధిక రక్తపోటు, మధుమేహం, మోకాళ్ల నొప్పులు.. అజీర్తి, ఆయాసం, గ్యాస్ సమస్యలు ఎన్నెన్నో. అధిక బరువు సరేసరి. ఇలా అమ్మాయిలకంటే అబ్బాయిలే ఎక్కువమంది ఊబకాయులుగా మారుతున్నారని జాతీయ పోషకాహార సంస్థ ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు పేర్కొంది. ప్రాథమిక విద్యాదశలోనే అధిక బరువుకు గల కారణాలేమిటో నగరంలోని భవన్స్ వివేకానంద కళాశాల బయోకెమిస్ట్రీ విభాగానికి చెందిన డి. రజని, డా. ఎస్. పద్మ, డా. ఎ. సాయిపద్మ, ఎం. ఉష సర్వే చేసి వివరాలను వెల్లడించారు.

నిద్రించాలంటే 10 దాటాల్సిందే



చిన్నారులకు కంటి నిండా నిద్ర ఉండడంలేదు. వీరు 8 నుంచి 9 గంటలు నిద్రపోవాల్సి ఉండగా కేవలం 6 నుంచి 7 గంటలవరకే పరిమితమవుతున్నారని సర్వేలో వెల్లడైంది. ఇక రాత్రి పది దాటిన తర్వాతే నిద్రకు ఉపక్రమిస్తున్నారు. పాఠశాలకు సమయం అయిపోతుందని ఉదయం 6 గంటలకే నిద్రలేవడం తప్పనిసరైంది. ఇదే సమయంలో కనీసం ఒక గంట ఆరుబయట ఎండలో ఆడుకోవాల్సి ఉన్నా.. అలాంటి అవకాశమే తమ పిల్లలకు లేదని తల్లిదండ్రులు తెలిపారు. తమ వద్దకంటే పిల్లలు పాఠశాలలోనే ఎక్కువ సమయం ఉంటున్నారని.. వారికివేమీ పట్టడం లేదని వెల్లడించారు. ఇదే సమయంలో అధిక బరువు సమస్యతో ఉన్న పిల్లలు చురుగ్గా మారడానికి ఏం చేయాలో కూడా పాఠశాలల్లో చెప్పడంలేదని తెలిపారు.



ఇవి అవసరం



కార్బోహైడ్రేట్లు, కొవ్వులు వంటివి గింజధాన్యాలు, చిరుధాన్యాలు, వివిధ నూనెలలో ఉంటాయి.

మాంసకృత్తులు: పప్పులు, కాయలు, నూనె గింజలు, పాలు, మాంసం, చేపలు వంటివాటిలో ఉండే పోషక విలువలను అంచనా వేసుకుని పిల్లలకు అందించాలి.

విటమిన్లు: ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పాలు, మాంస పదార్థాలలో..

ఇనుము: ఆకు కూరల్లో ఎక్కువగా ఉంటుంది. విటమిన్-సి ఉండే నారింజ, బత్తాయి, ఉసిరి, జామ, అరటి, టమోటా తీసుకోవాలి.



వయసు వారీగా రోజూ ఆహారంలో అందాల్సినవి

వయసు	బరువు కి.గ్రా	నికరశక్తి కి. కేలరీలు	మాంసకృత్తులు గ్రాముల్లో	కొవ్వు గ్రా.	కాల్షియం మి.గ్రా	ఇనుము మి.గ్రా
4–6	19.0	1690	30	25	400	18
7–9	26.9	1950	41	25	400	26
10–12(బాలురు)	35.4	2190	54	22	600	34
10–12(బాలికలు)	31.5	1970	57	22	600	19

ఫ్చ...!

- బాలానగర్‌లో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ లేనట్లే
- ప్రతిపాదనను పక్కన పెట్టేసి.. ముందు అనుకున్నట్లుగానే
- జనవరి మొదటివారంలో పునాది పనులు షురూ



ఈనాడు, హైదరాబాద్

డబుల్ డెక్కర్ బస్సును చూశాం. అందులో ప్రయాణిస్తే మస్త్ మజా ఉండేది. ఇక డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌ను కూడా చూస్తామంటూ నగరవాసులు ఖుషీ అయ్యారు. కానీ .. ఫ్చ్..మన ఆశ.. నిరాశే అయ్యింది. బాలానగర్‌లో సాధ్యం కాదని తేలడంతో హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ(హెచ్‌ఎండీఏ) ఆ ప్రతిపాదనను పక్కన పెట్టేసింది. ముందు అనుకున్నట్లుగానే అక్కడ పైవంతెన పనుల్ని పట్టాలెక్కిస్తోంది.

▼ బాలానగర్ జంక్షన్ పేరు చెబితే చాలూ.. అక్కడ ట్రాఫిక్ కష్టాలు గుర్తుకొస్తాయి. ఆ సిగ్నల్ దాటాలంటే ఒక్కోసారి అర గంట, గంట కూడా పడుతుంది. వాహనాల రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. ఈ తిప్పలను తగ్గించేందుకు అప్పటి ప్రభుత్వం అక్కడ ఫ్లైఓవర్ నిర్మించాలని నిర్ణయించి.. ఆ బాధ్యతను హెచ్‌ఎండీఏకు అప్పగించింది. రూ.387 కోట్లతో నర్సాపూర్ చౌరస్తా, ఫతేనగర్ జంక్షన్ల మీదుగా కూకట్‌పల్లి వై జంక్షన్ నుంచి బోయిన్‌పల్లి జంక్షన్ వరకు ఆరు లేన్లతో కూడిన 1.09 కిలోమీటర్ల టూ వే ఫ్లైఓవర్‌ను నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించారు. రూ.70 కోట్లు పైవంతెనకు మిగిలిన మొత్తాన్ని భూసేకరణ, ఇతరత్రా పనులకు వినియోగించనున్నట్లుగా అధికారులు పేర్కొంటున్నారు.

▼ భూసేకరణ బాధ్యతను హెచ్‌ఎండీఏ జీహెచ్‌ఎంసీకి అప్పగించింది. ఇందుకు రూ.25 కోట్లను కేటాయించింది. చాలా రోజుల క్రితమే గుత్తేదారును కూడా ఎంపిక చేసింది. ఆగస్టు 21న మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా భూమి పూజ కూడా జరిగింది. కానీ భూ సేకరణలో జాప్యం ఫ్లైఓవర్ పాలిట శాపంగా మారింది. ప్రాజెక్టు కోసం 450 ప్రైవేట్ ఆస్తులను సేకరించాల్సి ఉంది. ఆ ప్రక్రియ ఎప్పటి నుంచో కొనసాగుతూనే ఉంది. దీంతో పనులు మూడు అడుగులు ముందుకు ఆరు అడుగులు వెనక్కి అన్న చందంగా మారాయి. పైగా భూసేకరణ భారీ ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఇలాంటి తరుణంలోనే 'డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్' ప్రతిపాదన తెరపైకి వచ్చింది. కింద నాలుగు లైన్లు.. పైన నాలుగు లైన్లు నిర్మించాలని యోచించారు.

▼ అసలు బాలానగర్‌లో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ సాధ్యమేనా అంటూ క్షేత్రస్థాయిలో హెచ్‌ఎండీఏ అధికారులు ఆరా తీశారు. సాంకేతిక నిపుణులు ప్రాథమికంగా అధ్యయనం చేశారు. ఆ క్రమంలోనే కొన్ని అంశాలు తెరపైకి వచ్చాయి. నిర్మాణ వ్యయం మరో రూ.100 కోట్లు పెరిగే అవకాశముంది. ముందు అనుకున్న పైవంతెన పక్కన 45 మీటర్ల భూమి సేకరించాల్సి ఉంది. అదే డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ విషయానికొస్తే 35 మీటర్ల నుంచి 40 మీటర్ల వరకు అవసరమవుతుందని గుర్తించారు. భూసేకరణ వ్యయం పెద్దగా తగ్గడం లేదు. ఆ సాంకేతిక పరిజ్ఞానం మనకు కొత్త కూడా. ఈ నేపథ్యంలోనే 'డబుల్' ప్రతిపాదనను పక్కన పెట్టి.. ముందు అనుకున్నట్లుగానే ఆరు లేన్లతో కూడిన ఫ్లైఓవర్‌ను పట్టాలెక్కించాలని నిర్ణయించారు.

▼ పైవంతెన పనులను హెచ్‌ఎండీఏ యంత్రాంగం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తోంది. రద్దీ మార్గం కావడంతో పనులు ప్రారంభించిన తర్వాత ట్రాఫిక్ పరంగా ఇబ్బందులు రాకుండా ఉండేందుకు పక్కాగా చర్యలు తీసుకుంటోంది. రోడ్డు వెడల్పు పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతోంది. అత్యాధునిక యంత్రాలను వినియోగించనున్నారు. జనవరి మొదటి వారంలో పునాది పనులు మొదలు పెట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆ భూములు అన్యుల చేతుల్లో...

ఇతరుల వద్ద 3795 ఎకరాలు ● అసైన్డ్ అన్యాక్రాంతం గుట్టు విప్పుతున్న 'ప్రక్షాళన'



ఈనాడు–హైదరాబాద్

పేదలకు కేటాయించిన భూములు అన్యుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. నగర శివారులు సహా రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్ జిల్లాల పరిధిలో పేదలకు కేటాయించిన భూములు ఇప్పుడు ఇతరుల ఆధీనంలో ఉన్నాయి. తాజాగా సేకరించిన వివరాల మేరకు రంగారెడ్డి జిల్లాలో 1040 ఎకరాలు, మేడ్చల్- మల్కాజిగిరిలో 928 ఎకరాలు, వికారాబాద్‌లో 1827 ఎకరాల భూమి ఇతరుల పరమైంది.

నిబంధనలకు తూట్లు..

నగర శివారులు సహా పూర్వ రంగారెడ్డి జిల్లా పరిధిలోని ప్రతి మండలంలో భూ క్రయవిక్రయాలు ఎప్పుడూ జరుగుతూనే ఉంటాయి. ఈ ప్రాంతంలో స్థిరాస్తి వ్యాపారం జోరుగా ఉండటం వల్ల ప్రభుత్వ భూములను కబ్జా చేసి అమ్ముకోవడం తెలిసిందే. అయితే పేదలకు కేటాయించిన అసైన్డ్ భూములను కూడా కొందరు కొనుగోలు చేసి వాటిని ప్లాట్లుగా మార్చి అమ్ముకుంటే.. మరికొందరు తమ ఫాంహౌజుల్లో కలిపేసుకున్న ఉదంతాలు వెలుగుచూశాయి. నిబంధనల ప్రకారం పేదలకు అసైన్ చేసిన భూములను ఇతరులకు అమ్మడం నిషేధం. ఆ భూములను సాగు చేసుకొని జీవించాలే తప్ప వాటిని అమ్మకూడదు. అలాగే వారసులకు తప్ప ఇతరులకు బదలాయించకూడదు. ఈ నిబంధనలన్నీ పక్కన పెట్టి అనేక గ్రామాల్లో అసైన్డ్ భూముల అన్యాక్రాంతం జరిగింది. తాజాగా భూదస్త్రాల ప్రక్షాళనలో అసైన్డ్ భూములు ఎక్కడెక్కడ అన్యాక్రాంతమయ్యాయన్న వివరాలు సేకరించారు. రంగారెడ్డిజిల్లాలోని 69 గ్రామాల పరిధిలో 786 సబ్‌డివిజన్ల(సర్వేనెంబర్లు)లోని దాదపు 1040 ఎకరాల మేర భూమి అన్యుల చేతుల్లో ఉంది. అలాగే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాపరిధిలో 8 గ్రామాల పరిధిలో 928 ఎకరాలు కేటాయించిన వారి పేర్లతో కాకుండా వేరే వారి ఆధీనంలో ఉన్నట్లు తేలింది. వికారాబాద్‌లో 51 గ్రామాల్లో 1213 సబ్ డివిజన్లల్లోని 1827 ఎకరాలు పరుల పాలైందని గుర్తించారు. ఈ పరిశీలన ఇంకా తుది దశకు చేరలేదు. అయితే పక్కాగా ఆరా తీస్తే ఇతరుల చేతుల్లోకి మారిన మరింత అసైన్డ్ భూమి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని అధికారులు చెపుతున్నారు.

బీఆర్‌ఎస్‌కు ఆస్కారం..

హెచ్‌ఎండీఏ పరిధికి వెలుపల ఉండే అసైన్డ్ భూమి అన్యుల చేతుల్లో ఉండి.. వారు నిజంగా అర్హులైతే వారిపేరుతో క్రమబద్ధీకరించే యోచన జరుగుతోంది. అంటే ఒకరి పేరుతో అసైన్ చేసిన భూమిని ఆ వ్యక్తికి విక్రయించడం నిబంధనల మేరకు చెల్లదు. అయితే ఇలా కొనుగోలు చేసిన వ్యక్తి అణగారిన వర్గాలకు చెందిన వాడై ఉండి.. నిబంధనల మేరకు అసైన్డ్ భూమి పొందేందుకు కావాల్సిన అన్ని అర్హతలూ ఉన్నట్లైతే ఆ భూమిని అతని పేరుతో క్రమబద్ధీకరించే యోచన చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల అనేక మందికి ప్రయోజనం చేకూరుతుందని అధికారులు చెపుతున్నారు. భూదస్త్రాల ప్రక్షాళన వల్ల కలిగే పెద్ద ప్రయోజనాల్లో ఇదొకటని జాయింట్ కలెక్టర్ సుందర్‌అబ్నార్ వ్యాఖ్యానించారు.

సామాజిక సేవ.. పరిశ్రమల తోవ

- గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు
- పన్నుల పెరుగుదలతో సమకూరుతున్న సౌకర్యాలు
- ఆర్థికంగా బలపడుతున్న పంచాయతీలు

న్యూస్‌టుడే, చిన్నశంకరంపేట

గ్రామాలకు పరిశ్రమల విస్తరణతో బహుళ ప్రయోజనాలు దరిచేరుతున్నాయి. యాజమాన్యాల సామాజిక సేవలు, నిరుద్యోగులకు ఉపాధి, పెరిగిన ఇళ్ల అద్దెలు, భూముల ధరలకు రెక్కలు, కొత్తగా ఏర్పాటవుతున్న స్థిరాస్తి వెంచర్లు.. ఇలా ఒకటేమిటి బహుళ రంగాల్లో అభివృద్ధికి బాటలు పడుతున్నాయి. వివిధ ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి ఉద్యోగులు, కార్మికుల రాక కూడా పెరిగింది. బడా పరిశ్రమలకు అనుబంధంగా ఇతర వ్యాపార సంస్థలు ఏర్పాటవుతున్నాయి. అనేక మంది పలు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థి




ఖాజాపూర్‌లో శిథిల పాఠశాల భవనానికి మరమ్మతులు చేయిస్తున్న కావేరీ ఉక్కు పరిశ్రమ యాజమాన్యం

కంగా స్థిరపడటంతో పాటు, ఉపాధి మార్గాలు ఏర్పర చుకుంటున్నారు. గతంలో వీధుల్లో దీపాలు కాలిపోతే నిధులకోసం ఇబ్బందులు పడ్డ గ్రామ సర్పంచులు ప్రస్తుతం హాయిగా ఊపిరి పీల్చుకొంటున్నారు. పరిశ్రమల ద్వారా ఏటా పంచాయతీలకు పన్నుల రూపంలో నిధులు సమకూరుతున్నాయి. వీటితో పాటు కొన్ని పరిశ్రమల యాజమాన్యాలు గ్రామాల్లో అవసరమైన సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ అభివృద్ధికి చేయూత ఇస్తున్నాయి.

పెరిగిన ఇంటి అద్దెలు.. భవన నిర్మాణాలు

మండల కేంద్రం చిన్నశంకరంపేటతో పాటు, వివిధ గ్రామాల శివారు ప్రాంతాల్లో గడచిన ఐదారేళ్లలో వివిధ పరిశ్రమలు విస్తరించాయి. ఇప్పటికే 18 వరకు విభిన్న పరిశ్రమలు వచ్చాయి. వీటి రాకతో గ్రామాలు సైతం అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయి. పరిశ్రమలతో పాటు వెలసిన ఇతర వ్యాపార సంస్థల నుంచి పంచాయతీలకు పన్ను రూపంలో వచ్చే ఆర్థిక వనరులతో అవి ఆర్థికంగా బలపడుతున్నాయి. మండల కేంద్రం చిన్నశంకరంపేటలో ఇంటి అద్దెలు కూడా పెరిగాయి. ఫలితంగా ఇళ్ల నిర్మాణాలు కూడా పెరుగుతున్నాయి. ఎనిమిదేళ్ల క్రితం నెలకు రూ. 500 నుంచి 600 ఇస్తున్న ఇంటికి ప్రస్తుతం రూ.2 నుంచి రూ.3 వేలకు పైగా అద్దె లభిస్తోంది. దీంతో ఆయా గ్రామాల్లో నూతన ఇళ్ల నిర్మాణాలు సైతం పెరిగి, కూలీలు, తాపీ మేస్త్రీలకు చేతినిండా పని దొరుకుతోంది. ఇలా అనేక రకాలుగా ఆదాయ వనరులు పెరిగి వివిధ వర్గాల ప్రజలు ఆర్థికంగా పుంజుకోవడానికి పరిశ్రమలే కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు.



చిన్నశంకరంపేట శివారులో వెలసిన పరిశ్రమలు

నిరుద్యోగులకు ఉపాధి..

గతంలో ఇక్కడివారు అనేకమంది ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లేవారు. అక్షరజ్ఞానం లేని వారు, మహిళలు సైతం దినసరి కూలీలుగా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. పరిశ్రమలు వచ్చాక పరిస్థితి మారింది. నిరుద్యోగులు, ఇతర ప్రజలకు స్థానికంగానే కొంతమేర ఉపాధి లభిస్తోంది. చిన్నశంకరంపేట, రుద్రారం, చందంపేట, అంబాజీపేట, కామారం, మీర్జాపల్లి, ఖాజాపూర్, తదితర గ్రామ శివారుల్లో పరిశ్రమలు విస్తరించగా ఆయా గ్రామాల వారికి ఉపాధి లభించడంతో వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కనీసం వీధి దీపాలు కొనుగోలు చేసుకునేందుకు కూడా ఇబ్బంది పడ్డ పంచాయతీలు ప్రస్తుతం పరిశ్రమలు చెల్లిస్తున్న పన్నులతో వస్తున్న ఆదాయంతో ఊపిరి పీల్చుకొంటున్నాయి. పరిశ్రమల్లో పనిచేసేందుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన కార్మికులు, ఉద్యోగులతో అనుబంధ వ్యాపారాలు సైతం పుంజుకుంటున్నాయి.



చిన్నశంకరంపేట పారిశ్రామికవాడ

విస్తరించిన అనుబంధ వ్యాపారాలు

పరిశ్రమల రాకతో ఈ ప్రాంతంలో ఇతర అనుబంధ వ్యాపారాలు పెరిగి అనేక మంది నిరుద్యోగులు ఉపాధి మార్గాలు ఏర్పాటు చేసుకొంటున్నారు. టీ, కిళ్లీ, కిరాణా దుకాణాలు, భోజన హోటళ్లు, ద్విచక్ర వాహనాల మరమ్మతు కేంద్రాలు, పాల విక్రయాలు, ఇలా అనేక రకాల వ్యాపారాలు పెరిగాయి. వీటన్నిటినీ స్థానిక యువకులు, మహిళలు ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందుతున్నారు.

పన్నుల రూపంలో ఆదాయం..

పరిశ్రమల విస్తరణతో ఆయా గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలపడుతున్నాయి. గ్రామ శివారులో పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి (ఎన్‌వోసి) ఇవ్వడం నుంచి వాటి విస్తరణతో పంచాయతీలకు ఆదాయ మార్గాలు ఏర్పడ్డాయి. పరిశ్రమ నిర్మాణమై ఉత్పత్తి ప్రారంభించిన నాటి నుంచి ప్రతి ఏటా పంచాయతీలకు పన్నుల రూపంలో ఆదాయం వస్తోంది. గ్రామ శివారులో పరిశ్రమ వెలసిందంటే శివారు భూములకు మంచి ధర పలుకుతోంది. పరిశ్రమల రాకతో బహుళ ప్రయోజనాలు దరి చేరుతున్నాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

ఇవీ చేపట్టిన కార్యక్రమాలు..

పరిశ్రమల యాజమాన్యాలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతుండగా విద్యార్థులు, ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులకు దుస్తులు, రగ్గులు వంటివి బహూకరించారు. శిథిల పాఠశాల భవనాల మరమ్మతులు, బోరు బావుల తవ్వకాలు, మోటార్ల ఏర్పాటు, అదనపు గదుల నిర్మాణాలు, పాఠశాలల్లో శుద్ధినీటి యంత్రాల ఏర్పాటు చేస్తున్నారు. మినీ ఫంక్షన్ హాళ్లు వంటివి నిర్మించి ప్రజలకు సేవ అందిస్తున్నారు. చిన్నశంకరంపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాధా ఉక్కు పరిశ్రమ యాజమాన్యం అదనపు గది నిర్మించింది. మలానీ ఫోం సంస్థ ఇదే పాఠశాలకు నీటి శుద్ధి యంత్రాన్ని బహూకరించింది. చందంపేట ఎంఎస్‌ఎన్ పరిశ్రమ యాజమాన్యం చందంపేట, రుద్రారం గ్రామాల్లో మినీ ఫంక్షన్ హాళ్లు నిర్మించింది. ఖాజాపూర్ కావేరి ఉక్కు పరిశ్రమ అక్కడి పాఠశాలలో శిథిల తరగతి గదులకు మరమ్మతులు చేయించింది. విద్యా వలంటీర్లను నియమించి విద్యావ్యాప్తికి కృషి చేస్తోంది అంబాజిపేట శివారులో మరో పరిశ్రమ యాజమాన్యం ఇటీవల కస్తూర్బా పాఠశాలలో 105 మంది విద్యార్థినులకు అవసరమైన రగ్గులు అందించింది. కామారంలో మరో పరిశ్రమ నీటి శుద్ధి యంత్రాన్ని అందించింది.



కస్తూర్బా విద్యార్థినులకు రగ్గులు ఇస్తున్న పరిశ్రమ యజమాని



కామారంలో పరిశ్రమ ఏర్పాటు చేసిన నీటిశుద్ధి కేంద్రం

అక్కాచెల్లెళ్లు భళా!

- అలంకరణలో ప్రతిభావంతులు
- ఆకట్టుకునే ముగ్గులు



మాధురి, మానస

న్యూస్‌టుడే, చేగుంట

నైపుణ్యం ఉంటే ఎందులోనైనా పరిణతి సాధించవచ్చు. తమలో ఉన్న దాగి ఉన్న దానిని పది మందికి చూపిస్తే అందులో ఉన్న ఉత్సాహం మరొకదానిలో ఉండదు. ఒక వైపు చదువుకుంటూనే మరో వైపు అలంకరణలు చేయడంలో రాణిస్తుంటే గొప్పగా అనిపిస్తుంది. చూడటానికి ఆడపిల్లలే అయినా వారిలో ఉన్న నైపుణ్యాన్ని పది మందికి తెలిసేలా ముందడుగు వేస్తున్నారు. వారే చేగుంటకు చెందిన కొత్త మాధురి, మానస అక్కచెల్లెళ్లు.


ఈ ఇద్దరు అక్కచెల్లెళ్లు దేవుళ్ల అలంకరణను రంగులతో వేస్తూ ఆకట్టుకుంటున్నారు. ఏదో పుస్తకాల్లో కాకుండా వందలాది మంది చూసే దేవాలయాల్లో వేస్తూ ఔరా అనేలా తీర్చిదిద్దుతున్నారు. తండ్రి కొత్త శేఖర్ ప్రోత్సాహంతో ఈ చిచ్చర పిడుగులు వెంకటేశ్వరుడి అలంకరణను పూలతో అందంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ అలంకరణలు చూసిన ప్రతి ఒక్కరు ఆహా అని ప్రశంసిస్తున్నారు. ప్రస్తుతం మాధురి బీటెక్ రెండో సంవత్సరం చదువుతుండగా మానస ఇంటర్మీడియట్ చదువుతోంది. ఇద్దరు కూడా దేవుళ్ల అలంకరణలు మిన్నగా చేస్తున్నారు. ప్రతి ఏటా చేగుంట కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహిస్తుంటారు. అందులో వెంకటేశ్వర స్వామి బొమ్మలను తండ్రితో కలిసి వేస్తున్నారు. వాటిని ఆలయానికి వచ్చే వేలాది భక్తులు తనివితీరా చూస్తుంటారు. ప్రతి ఏటా వారు ఆలయంలో దేవుని అలంకరణలు వేస్తూ వస్తున్నారు.



మాధురి, మానసలు రూపొందించిన అలంకరణ

అక్క ప్రతిమ వేయటం.. చెల్లెలు రంగులు అద్దటం

ఈ ఇద్దరు అక్కాచెల్లెళ్లలో ప్రత్యేకత ఉంది. ఆక్కకు ప్రతిమ వేయటమే వస్తుంది. రంగులు అద్దటం రాదు. చెల్లెలికి రంగులు వేయటం మాత్రమే వస్తుంది. దీంతో ఇద్దరూ ఉంటేనే అందమైన దేవుడి బొమ్మ రూపం వస్తుంది.



ఆకట్టుకునే సంక్రాంతి ముగ్గు

అందమైన రంగవల్లులు

వీరి ఇంటి ముందు నూతన సంవత్సరం, సంక్రాంతి వచ్చిందంటే అందమైన రంగవల్లులు ప్రత్యక్షమవుతుంటాయి. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముగ్గులు వేస్తుంటారు. సంక్రాంతికి విభిన్నంగా ఉండే ముగ్గులు వేయటం వీరి ప్రత్యేకత. వీరి ఇల్లు ప్రధాన రహదారిపై ఉండటంతో వీరు వేసే ప్రతి ముగ్గును ప్రజలు ఆసక్తిగా చూసి వెళ్లుతుంటారు. వీరు ఈ కళను సొంతంగానే నేర్చుకొని పది మంది చూసేలా పంచుతున్నారు. చదువులో కూడా ఇద్దరు జెమ్స్. కృషి, పట్టుదల, ఓర్పు, నైపుణ్యం ఉంటే దేనినైనా సాధించవచ్చని ఈ ఇద్దరు అక్కాచెల్లెళ్లు నిరూపిస్తున్నారు. ఆసక్తి ఉన్న వారికి నేర్పించేందుకు కూడా వీరు ముందుంటారు.



TENTH Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: Foreign trade: It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

ప్రతిభ

What was the previous name of WTO?

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.



Writer:
K. Srinivasa Rao
Subject Expert

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

ప్రతిభ

టీఆర్‌టీ-2017

తెలుగు (కంటెంట్)

తెలుగు సాహిత్యంలో చాలా ఉద్యమాలు వెలువడ్డా ఎక్కువగా కవిత్వోద్యమాలు సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి. ఉద్యమం అంటే తీవ్రమైన ప్రయత్నం. ఇది కార్యరూపంగా కూడా ఉంటుంది. ఆధునిక ఉద్యమాల్లో జాతీయోద్యమం, భావ కవిత్వోద్యమాలు సమాంతరంగా కొనసాగాయి.

‘కిన్నెరసాని’ ఎవరి ఊహా ప్రేయసి ...?

జాతీయోద్యమ కవిత్వం

దీన్నే స్వాతంత్ర్యోద్యమం అంటారు. ‘అందరూ ఒక్కటే’ అనే భావమే జాతీయత. ఈ ఉద్యమం దేశభక్తితో కూడింది. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా, స్వాతంత్ర్య కాంక్షకు ప్రతిబింబంగా జాతీయోద్యమం ప్రారంభమైంది. దీనికి అనుగుణంగా తెలుగు కవులు తమ కలాలను ఝుళిపించి ‘మేము సైతం’ అన్నారు. తమ పాటలు, కావ్యాల ద్వారా ప్రజలను జాగృతపరిచారు. దేశభక్తిని రగిలించారు.

‘భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి’

అనే చిలకమర్తి వారి పద్యం తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఇందులో ఆంగ్లేయుల దోపిడీని అందరికీ అర్థమయ్యేలా వెల్లడించారు. చిలకమర్తివారే జైలుకు వెళ్లడం మాతృభక్తికి నిదర్శనమంటూ - ‘చెరసాలల్ పృధుచంద్రశాలలెయగున్... ’ అని చాటారు. రాయప్రోలు సుబ్బారావు దేశభక్తితో కూడిన పద్యాలు, గేయాలు ఎన్నో రాశారు. ఆంధ్రావళి, జడకుచ్చులు లాంటి రచనలు చేసి ‘కోకిలస్వామి’ అనిపించుకున్నారు. రాయప్రోలు వారి...

‘ఏ దేశమేగినా ఎందుకాలిడిన
ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము’

గేయం నేటికీ ప్రచారంలో ఉంది.

తుమ్మల సీతారామమూర్తిని ‘మహాత్ముడి ఆస్థాన కవి’ అంటారు. ‘తెనుగులెంక’ (లెంక అంటే సేవకుడు) అనే బిరుదు సంపాదించారు. వీరి ‘రాష్ట్ర గానం’, ‘మహాత్మకథ’, ‘ధర్మజ్యోతి’ లాంటి రచనలు స్వాతంత్ర్యోద్యమానికి ఊపిరినిచ్చాయి.

జాతీయోద్యమంలో అంటరానితనం నిర్మూలన, ఖాదీ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా, మద్యపాన నిషేధం లాంటివి అంతర్భాగాలయ్యాయి. వీటి గురించి తెలుగు కవులు ప్రచారం చేశారు. అంటరానితనాన్ని తీవ్రంగా నిరసిస్తూ మంగిపూడి వేంకటశర్మ ‘నిరుద్ధ భారతం’ రాశారు. అస్పృశ్యతపై రాసిన తొలి ఖండ కావ్యమిది. విశ్వనాథ, తుమ్మల, దాశరథి, వానమామలై వరదాచార్యులు, పుట్టపర్తి నారాయణాచార్యులు... ఇలా ఎందరో తమ కలాలతో ఆంగ్లేయులపై నిప్పులు కురిపించారు.

‘మాతలకు మాత సంకల సంపత్సమేత
మా భరతమాత’

అన్న జాషువా ‘బాపూజీ’, ‘నేతాజీ’ లాంటి ఖండ కావ్యాలే కాకుండా, ‘గబ్బిలం’ సగమంతా దేశభక్తిని చాటేదే. గడియారం వేంకటశేషశాస్త్రి ‘శివభారతం’, దుర్భాక రాజశేఖర శతావధాని ‘రాణా ప్రతాపసింహ’, విశ్వనాథ ‘ఝూన్సీలక్ష్మి’ ఆ రోజుల్లో ఉత్తేజపరిచాయి. ‘జాతీయ గేయ కవిసార్వభౌమ’గా పేరొందిన గరిమెళ్ల సత్యనారాయణ రాసిన ‘మాకొద్దీ తెల్లదొరతనము దేవా..’ అనే 120 పంక్తుల గేయం ఆంగ్లేయులను గడగడలాడించింది. తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఉన్నవ లక్ష్మీనారాయణ - మాలపల్లి, వట్టికోట ఆళ్వారుస్వామి - ప్రజల మనిషి, మహీధర రామమోహనరావు - కొల్లాయి గట్టితేనేమి, వేంకట పార్వతీశ కవులు - మాతృ మందిరం... మొదలైన నవలలు స్వాతంత్ర్య పోరాటానికి సమాయత్తం చేశాయి. దామరాజు పుండరీకాక్షుడు రాసిన ‘స్వరాజ్యసోపానాలు’, ‘గాంధీ మహోదయం’, కొప్పరపు సుబ్బారావు రాసిన ‘రోషనార’, వేదం వెంకట్రాయశాస్త్రి రాసిన ‘ప్రతాపరుద్రీయం’ లాంటి నాటకాలు మరింత దేశభక్తికి తోడ్పడ్డాయి. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, గోపీచంద్, గంగినేని వెంకటేశ్వరరావు, బొల్లిముంత శివరామకృష్ణ, నెల్లూరి కేశవస్వామి మొదలైన వారంతా తమ కథల ద్వారా చైతన్యం కలిగించారు. కనుపర్తి వరలక్ష్మమ్మ ‘గాంధీ దండకం’ రాస్తే మంగిపూడి ‘గాంధీ శతకం’ రాశారు. గాంధీపై వచ్చినంత కవిత్వం మరో నాయకుడిపై రాలేదు. జాతీయ పతాకం, రాట్నం కవితా వస్తువులయ్యాయి. జాతీయ పతాకాన్ని తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించడం గర్వకారణం. గురజాడ ‘దేశభక్తి’ గేయం అంతర్జాతీయ గేయంగా ప్రశంసలు పొందింది.

జాతీయోద్యమ కవిత్వంపై ఆచార్య మద్దూరి సుబ్బారెడ్డి అక్షరాలా పరిశోధన చేసి, గ్రంథం వెలువరించారు. ఆంధ్ర రాష్ట్రోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం జాతీయోద్యమంలో భాగంగానే భావించాలి.



రచయిత
ద్వానా శాస్త్రి
విషయ నిపుణులు

భావ కవిత్వోద్యమం

ఆంగ్లంలోని కాల్పనికోద్యమం భావ కవిత్వ ఉద్యమానికి మూలం. ఫ్రాన్స్, జర్మనీ, ఇంగ్లండ్ దేశాల్లో దీని ప్రభావం బాగా ఎక్కువ. ‘లిరికల్ పొయెట్రీ’ పేరు కూడా భావ కవిత్వానికి వాడుతున్నారు. భావ కవిత్వానికి ఆ పేరు పెట్టిన వారు గాడిచర్ల హరిసర్వోత్తమరావు. ఈ కవిత్వం 1910 లో ప్రారంభమై దాదాపు 1935 వరకు కొనసాగింది. ఆంగ్ల కవులైన జాన్సన్, షెల్లీ, వర్డ్స్‌వర్త్, కీట్స్, బైరన్, షేక్‌స్పియర్‌ల ప్రభావం తెలుగు కవులపై బాగా ఉంది. ‘భావ కవిత్వం’ అనే పేరుపై వాదోపవాదాలు జరిగాయి. భావం లేని కవిత్వం ఉండదు కదా! ఇందులో అస్పష్టత ఎక్కువ కాబట్టి ‘అభావ కవిత్వం’ అంటే సముచితంగా ఉంటుందన్నారు. ‘వస్తువు, భావం, భాషలలో భావానికే ప్రాధాన్యం ఎక్కువ కాబట్టి భావ కవిత్వం అనే పేరు సమంజసమే’ అన్నారు సి. నారాయణరెడ్డి.

భావ కవిత్వ లక్షణాలు:

★ ప్రకృతి ప్రీతి ★ ప్రణయారాధన
★ స్వేచ్ఛా ప్రయత్నం ★ ఆత్మాశ్రయరీతి
★ అపూర్వత లేదా అద్భుతతత్వం

డా. సి. నారాయణరెడ్డి ‘ఆధునికాంధ్ర కవిత్వం - సంప్రదాయములు - ప్రయోగములు’ అనే సిద్ధాంత వ్యాసంలో దేశభక్తి కవిత్వం - సంఘ సంస్కరణ కవిత్వం - స్మృతి కవిత్వం అనేవి కూడా చేర్చారు.

భావ కవిత్వంలో ప్రణయ తత్వానికే పెద్దపీట. ఇది ప్రబంధాల్లోని శృంగారం లాంటిది కాదు. భావ కవిత్వం ఉదాత్త ప్రణయానికి ప్రాధాన్యంతో వెలువడింది. స్త్రీని ఒక ఆరాధ్య దేవతగా భావిస్తారు. ప్రేయసిగా ఆదరిస్తారు. సహచరిగా గౌరవిస్తారు. రాయప్రోలు సుబ్బారావు ‘తృణ కంకణం’ కావ్యంతో భావ కవిత్వం మొదలైంది. ఈయన ‘అమలిన శృంగార సిద్ధాంతం’ ప్రతిపాదించారు. ఇందులో శారీరకమైన ఆకర్షణ కంటే స్నేహ మాధుర్యం ఎక్కువ. సంయోగ శృంగారంలో కంటే వియోగ శృంగారంలో పరవశిస్తారు. ఇందులో ఆత్మాశ్రయత్వం ఉంటుంది. ఒక్కొక్క కవి ఒక్కొక్క ఊహా ప్రేయసిని ఊహించుకుంటాడు.

దేవులపల్లి కృష్ణశాస్త్రి - ఊర్వశి
నాయని సుబ్బారావు - వత్సల
అడవి బాపిరాజు - శశికళ
శివశంకరశాస్త్రి - హృదయేశ్వరి
విశ్వనాథ - కిన్నెరసాని

జాతీయోద్యమంలో వెలువడిన గీతాలు, కవులు

★ శ్రీగాంధీ నామం మరువాం మరువాం
సిద్ధము జైలుకు వెరువాం వెరువాం
- దామరాజు పుండరీకాక్షుడు

★ కొల్లాయిగట్టితేనేమి? మాగాంధి
కోమటై పుట్టితేనేమి?
- బసవరాజు అప్పారావు

★ గాంధీలాలీ మోహన గాంధీ లాలీ
కరుణాసాంద్రా మోహన దాస
- కనుపర్తి వరలక్ష్మమ్మ

★ దండాలు దండాలు భారతమాత
అవి అందుకొని దీవించు భారతమాత
- వడ్డాది సీతారామాంజనేయ కవి

★ జండాయెత్తర - జాతికి ముక్తిర
నిండగు శక్తిర - నిల్పర కీర్తి
- గురజాడ రాఘవశర్మ

★ పరదేశీయులు తొలగండి
ఈ భారతదేశం మా దేశం
- వానమామలై వరదాచార్యులు

భావ కవిత్వంలో వెలువడిన ముఖ్యమైన కావ్యాలు

రాయప్రోలు సుబ్బారావు	తృణకంకణం, కష్టకవుల, వనమాల
దేవులపల్లి కృష్ణశాస్త్రి	కృష్ణపక్షం, ఊర్వశి, ప్రవాసం
నాయని సుబ్బారావు	సౌభద్రుని ప్రణయయాత్ర
వేదుల సత్యనారాయణశాస్త్రి	దీపావళి
నండూరి సుబ్బారావు	యెంకి పాటలు
విశ్వనాథ సత్యనారాయణ	కిన్నెరసాని పాటలు
దువ్వూరి రామిరెడ్డి	కృషీవలుడు, వనకుమారి
పింగళి, కాటూరి	సౌందరనందం
వేంకట పార్వతీశ కవులు	ఏకాంత సేవ

దేవులపల్లి కృష్ణశాస్త్రిపై ఆంగ్ల కవి షెల్లీ ప్రభావం ఎక్కువ. అందుకని ఆయన్ను ‘ఆంధ్రా షెల్లీ’ అంటారు. ‘కృష్ణపక్షం’లో ఆత్మాశ్రయత్వం ఎక్కువ. కవి తన అనుభవాలను, కోరికలను, బాధలను నిర్భయంగా ప్రకటిస్తాడు. భావకవిత్వంలో దేశభక్తి, స్మృతి కవిత్వాలకు చెందినవి ఉంటాయనడానికి మచ్చుకి కొన్ని: విశ్వనాథ - వరలక్ష్మి త్రిశతి, ఆంధ్రప్రశస్తి, దువ్వూరి రామిరెడ్డి - భగ్న హృదయం, నాయని సుబ్బారావు - మాతృ గీతాలు.

భావకవులు కొత్త భావచిత్రాలు ప్రయోగించి భావ నవ్యత తీసుకువచ్చారు. ‘రేయి కడుపున చీకటి ఛాయవోలె’ అనేది ఇలాంటి భావ చిత్రమే. కొత్త పదబంధాలు సృష్టించారు. మూగకనులు - మంచుమంట - లేత గుసగుసలు - వలపుటాకలి మొదలైనవి.

భావ కవిత్వంపై ప్రతి విమర్శ ఎక్కువగా వచ్చింది. ఇది కవి సొంత గోడు అన్నారు. అస్పష్టత హద్దులు మీరిందన్నారు. ఏడుపుగొట్టు కవిత్వం అన్నారు. భావకవిత్వం ‘అంధానుకరణ’ తప్ప ఏమీలేదన్నారు. అక్కిరాజు ఉమాకాంతం అనే పండితుడు ‘నేటికాలపు కవిత్వం’ అనే పుస్తకంలో భావ కవిత్వంపై దుమ్మెత్తి పోశారు. భావ కవిత్వం ‘పులుముడు కవిత్వం’గా నిరసించారు. ఇంత వ్యతిరేకత వెలువడినా ఆధునిక కవిత్వంలో భావ కవిత్వం ఒక వినూత్నరీతిగా నిలదొక్కుకుంది. ‘కొత్తపాతల మేలు కలయికతో సంప్రదాయ ప్రయోగముల సముచిత మేళనముతో తెలుగునాట వెలుగులు చిమ్మినదీ భావకవిత్వము’ అని సినారె ప్రకటించారు.

భావకవులు - వారి ముఖ్యమైన కవిత్వ పంక్తులు

దేవులపల్లి కృష్ణశాస్త్రి	‘ఆకులో ఆకునై పూవులో పూవునై .....’ ‘నవ్వివోదురుగాక నాకేటిసిగ్గు’ ‘నా మరణశయ్య పరచుకున్నాను నేనె’
నాయని సుబ్బారావు	‘దైవతమ నీవు, నీదు ప్రత్యక్షమునకు గడియలెంచుచునుండు భక్తుడను నేను’
నండూరి సుబ్బారావు	‘గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా కూకుండనీదు కూసింతసేపు’
బసవరాజు అప్పారావు	‘కోకిలా కోకిలా కూయబోకే గుండెలు బద్దలు చేయబోకే’
రాయప్రోలు సుబ్బారావు	‘సరససాంగత్య సుఖవికాసములకన్న దుస్సహ వియోగభారమెమధురము సకియ’
గురజాడ అప్పారావు	‘ప్రేమనిచ్చిన ప్రేమ వచ్చును ప్రేమనిలిపిన ప్రేమనిలుచును’
విశ్వనాథ సత్యనారాయణ	‘జలజలా పొంగింది - బిలబిలా నడిచింది పరికిణీతొక్కాడు పదియేళ్ళకన్నిలా’

అభ్యాస ప్రశ్నలు

1. ‘చెరసాలల్ పృధు చంద్రశాలలె యగున్ ....’ అన్నదెవరు?
1) రాయప్రోలు 2) గరిమెళ్ల
3) చిలకమర్తి 4) మంగిపూడిశర్మ

2. ‘మహాత్ముడి ఆస్థాన కవి’గా పేరుగాంచింది ఎవరు?
1) తుమ్మల సీతారామమూర్తి 2) జాషువా
3) విశ్వనాథ 4) గురజాడ

3. ‘జాతీయ గేయ కవిసార్వభౌమ’ ఎవరు?
1) వానమామలై వరదాచార్యులు 2) విశ్వనాథ
3) దాశరథి 4) గరిమెళ్ల

4. ‘నిరుద్ధ భారతం’ రాసిన కవి ఎవరు?
1) కుసుమ ధర్మన్న 2) బోయి భీమన్న
3) మంగిపూడి వేంకటశర్మ 4) ఎవరూకాదు

5. కనుపర్తి వరలక్ష్మమ్మ రచన ఏది?
1) గాంధీ దండకం 2) గాంధీ నాటకం
3) బాపూజీ కావ్యం 4) నేతాజీ కావ్యం

6. ‘కొల్లాయి గట్టితేనేమి మా గాంధి కోమటై పుట్టితేనేమి’ రాసినవారు?
1) బసవరాజు అప్పారావు
2) తుమ్మల సీతారామమూర్తి
3) జాషువా 4) కాళోజీ

7. ‘జాతీయోద్యమ కవిత్వం’పై సిద్ధాంత గ్రంథం రాసిందెవరు?
1) రాయప్రోలు 2) మద్దూరి సుబ్బారెడ్డి
3) జి. ఎన్. రెడ్డి 4) ఆరుద్ర

8. ‘శ్రీగాంధి నామం మరువాం మరువాం ...’ అనే గేయం రచించిన కవి ఎవరు?
1) దామరాజు పుండరీకాక్షుడు 2) గరిమెళ్ల
3) వడ్డాది సీతారామాంజనేయ కవి 4) ఎవరూకాదు

9. భావ కవులపై ఏ ఆంగ్ల కవి ప్రభావం ఉంది?
1) షెల్లీ 2) కీట్స్ 3) వర్డ్స్‌వర్త్ 4) అందరూ

10. ‘అమలిన శృంగార సిద్ధాంతం’ అంటే ఏమిటి?
1) దాంపత్య శృంగారం
2) దేవతా స్త్రీల శృంగారం
3) స్నేహపూర్వకమైన శృంగారం
4) వియోగ శృంగారం

11. భావ కవిత్వపు కాలం ఏది?
1) 1910–25 2) 1910–35
3) 1915–35 4) 1900–25

12. ‘శశికళ’ ఎవరి ఊహా ప్రేయసి?
1) దేవులపల్లి 2) విశ్వనాథ
3) అడివి బాపిరాజు 4) ఎవరూకాదు

13. ‘గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా ....’ అన్న కవి రాసిన కావ్యం ఏది?
1) యెంకి పాటలు 2) నీలగిరి పాటలు
3) కిన్నెరసాని పాటలు
4) బసవరాజు గేయ సంపుటి


14. భావ కవిత్వంలోని కొత్త పదబంధానికి ఉదాహరణ ఏది?
1) మంచుమంట 2) వలపుటాకలి
3) మూగకనులు 4) అన్నీ

15. ‘నేటి కాలపు కవిత్వం’ రచించిందెవరు?
1) సి. ఆర్. రెడ్డి 2) దేవులపల్లి
3) అక్కిరాజు 4) రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

సమాధానాలు

1–3	4–3	7–2	10–3	13–1
2–1	5–1	8–1	11–2	14–4
3–4	6–1	9–4	12–3	15–3.

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ...
pratibhadesk@eenadu.net



ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులున్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకఏర్పాటు చేసుకుంటాయి.

■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.


■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

హాయ్! బుజ్జీ!!

అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం

మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే


– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం

Loose = వదులుగా ఉన్న

దారేది?




బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ఎందుకు ఏమిటి ఎలా

ప్రశ్న: **బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?**

జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలి కాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.



– **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్

ఆంగ్ల అచ్చులైన **a, e, i, o, u** లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.

1) _ pple
2) s _ t
3) d _ g
4) r _ d
5) b _ nch
6) v _ n
7) b _ s
8) p _ g

స్కూల్ సవాల్: జర్మనీ రాజధాని?

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్

సబ్జెక్ట్ ల్యాబ్ - ఇంగ్లిష్: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I

‘అయుత ధర్మదీక్ష’కు టీటీఎఫ్ మద్దతు

గజ్వేల్ అర్బన్, న్యూస్‌టుడే: పాత పింఛను విధానం సాధనే ధ్యేయంగా ఈ నెల 7న గజ్వేల్ పట్టణంలో నిర్వహిస్తున్న ‘అయుత ధర్మ దీక్ష’కు తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్(టీటీఎఫ్) మద్దతు ఉంటుందని రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రాంచంద్రం తెలిపారు. సోమవారం పట్టణంలోని టీటీఎఫ్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్(టీఎస్‌సీపీఎస్ఈయూ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న ‘అయుత ధర్మదీక్ష’కు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న టీటీఎఫ్ నాయకులు

విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

సంగారెడ్డి అర్బన్: వసతి గృహ విద్యార్థుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సోమవారం రాత్రి సంగారెడ్డి మండలం చింతల్‌పల్లిలోని వసతి గృహాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆదివారం చికెన్ వడ్డిస్తున్నారా? వార్డెన్లు అందుబాటులో ఉంటున్నారా? చదువు ఎలా సాగుతోంది. అంటూ విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాక్సులు, దుప్పట్ల అందజేత, ఉపకార వేతనాలు చెల్లింపులపై ఆరా తీశారు. అనంతరం వసతి గృహ విద్యార్థులకు స్వెట్టర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఆర్గనైజర్ దుర్గాల లక్ష్మి, సంగారెడ్డి, కంది మండల పార్టీ అధ్యక్షులు బైండ్ల అశోక్, చిల్వేరి ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు ఆర్. వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల నర్సింలు, మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ యావర్, తెరాస నాయకులు జలాలుద్దీన్, శాగని హరికిషన్, గ్రామ సర్పంచి పావని, నాయకులు వెంకటేశం, వార్డెన్లు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు‘రుచి’: ఘుమఘుమలు ‘బెండకాయ కొబ్బరి వేపుడు’, మీ చేతి వంట ‘మలైకోఫ్తా కర్రీ’, ‘ఆలూకార్న్ సూప్’, జస్ట్ ఎ మినిట్ ‘గుమ్మడి పరోటా’ తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: పైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: ‘ఫన్’ డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 పిట్టగోడ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే.. పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
09:30 మహాతల్లి
09:45 ఫ్రూట్స్
10:00 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ.9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ.2:00, రా.7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ.10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవీ: గుండె ఆరోగ్యం (ఉ.11:00)
- ★ డా. ఈటీవీ: చర్మ సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవీ: ENT (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి “బాబాయ్ హోటల్” - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్సీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చీ మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ “చోటా షెఫ్” - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థ యాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థ యాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

SVBC **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:**12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

భక్తి TV **ఉదయం:** 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు **ఉదయం:** 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

మా **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

GEMINI **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ ఫర్‌ఫెక్ట్.

HBO **ఉదయం:** 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్‌టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, మధ్యాహ్నం: 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

ఉపాధిహామి ద్వారా కూరగాయల సాగు

సకాలంలో వర్షాలు కురవక రైతులు పంటలు సాగు చేయలేకపోతున్నారు. ఉపాధి అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడానికి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా కూరగాయల పెంపకానికి రుణాలు అందిస్తున్నారు. దీంతో ప్రజలకు తమ గ్రామంలోనే ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదిగే అవకాశం ఏర్పడుతుంది.



నిబంధనలు: రైతులు కూరగాయల పందిళ్లు వేసుకోవడానికి అర ఎకరం పొలం ఉండాలి. దానికి బోరు నీటివసతి ఉండాలి. ఉపాధిహామి జాబ్‌కార్డు ఉండి, ఏడాదిలో కనీసం ఇరవై రోజులు పనిచేసి ఉండాలి. బోరు ఉన్నట్లు ధ్రువపత్రం, ఆధార్‌కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, రెండు ఫోటోలతో ఉపాధిహామి కార్యాలయంలో సంప్రదించాలి.

అర ఎకరంలో పందిరి వేయడానికి 110 రాతి కడీలు, 8 క్వింటాళ్ల ఇనుప వైరు అవసరం. కడీలు పాతడం, పందిరి వేయడం వంటి వాటికి రూ.1.13 లక్షలు ఖర్చవుతుంది. వీటిని పూర్తి రాయితీకింద 3 విడతల్లో చెల్లిస్తారు. వివరాలకు స్థానిక ఎంపీడీవో, ఉపాధిహామి కార్యాలయాల్లో సంప్రదించాలని నర్సాపూర్ ఎంపీడీవో శ్రవణ్‌కుమార్ తెలిపారు.

సాగు సులభం: కూరగాయల సాగుకు నీటి అవసరం ఎక్కువగా ఉండదు. ఎకరా వరి సాగుకు అవసరమయ్యే నీటితో సుమారు 4 ఎకరాల వరకు కూరగాయలు సాగుచేసే అవకాశం ఉంటుంది. ఆరుతడి పంటలుగా వీటిని పెంచవచ్చు. కాకర, బీర, సోర, టమాట, గుమ్మడి, చిక్కుడు వీటితోపాటు ఇతర పంటలను అంతర పంటలుగా సాగు చేసుకునే అవకాశం ఉంది.

– న్యూస్‌టుడే, నర్సాపూర్ రూరల్

రబీ మొక్కజొన్నలో చీడల నివారణ

రబీలో సాగుచేసిన మొక్కజొన్నలో పలు చీడపీడలు ఆశించి నష్టపరుస్తున్నాయి. వాటిని సకాలంలో గుర్తించి తగునివారణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు సాధించవచ్చని కేవీకే శాస్త్రవేత్త ఎస్.నర్సింహారెడ్డి సూచించారు. మొక్కజొన్నకు పూతకు ముందు నుంచి గింజ పోసుకునే వరకు నీటి తడులు అందించాలి. మొక్కజొన్నలో రసం పీల్చే పురుగులు, కాండం తొలిచే పురుగులు ఎక్కువగా ఆశిస్తున్నాయి.

కాండం తొలిచే చారల పురుగు: ఇవి లార్వా దశలో ఆకుముడతలో దాగి ఉండి ఆకులోని పచ్చని భాగాన్ని తిని నష్టం కల్గిస్తాయి. తర్వాత దశలో కాండం అడుగుభాగాన చేరి కాండాన్ని తొలిచి రంధ్రం చేస్తాయి.

గులాబీ రంగు పురుగు: ఇది ఆకుల పత్రహరితాన్ని గోకి తినడం వల్ల ఆకులు పలుచగా మారతాయి. పెరిగిన లార్వా కాండానికి రంధ్రం చేసి మొవ్వ భాగాన్ని తిని మొక్క చనిపోయేటట్లు చేస్తుంది. ఈ పురుగుల నివారణకు పురుగాశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి. మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ., లీటరు నీటికి కలిపి మొక్క మొలిచిన 15 రోజుల్లోపు పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే 30 రోజుల తర్వాత ఆకు సుడుల్లో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను వేయాలి.

రసం పీల్చే పురుగు: 25 నుంచి 30 రోజుల పైబడిన పైరుపై పేనుబంక నల్లి ఆశించి దిగుబడులను తగ్గిస్తాయి. వీటి తల్లిపురుగులు మొక్క ఎదిగే భాగాల నుంచి, ఆకుల నుంచి రసం పీల్చడం వలన ఆకులు లేత పసుపు రంగుకు మారి మొక్కలు గిడసబారి పోతాయి. ఇవి విసర్జించే తేనెలాంటి జిగురు పదార్థంపై నల్లని బూజు ఏర్పడి కిరణజన్య సంయోగక్రియకు ఆటంకం కలుగుతుంది. వీటి నివారణకు ఎసిఫేట్ 1.5 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా డైమిథోయేట్ 2 మి.లీ, లీటరు నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారి చేయాలి.

మొవ్వుతొలిచే పురుగు: ఈ పురుగుల వల్ల 90 శాతం పంటకు నష్టం కలిగే ప్రమాదం ఉంది. ఈగ ఆకు అడుగు భాగాలలో తెల్లని, సన్నటి పొడ వాటి గుడ్లను విడివిడిగా పెడుతుంది. ఈ గుడ్లు 3 రోజుల్లో పొదిగి పిల్లపురుగు మొవ్వు భాగం నుంచి మొక్కలోకి ప్రవేశించి తినడం వలన మొవ్వు ఎండిపోతుంది. ఎండిన మొవ్వులను పీకితే తేలికగా వస్తాయి. నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను మొవ్వు తొలిచే ఈగ నివారణకు చాళ్లలో విత్తేటపుడు ఒక మీటరు కు 2 గ్రాముల చొప్పున వాడాలి.

కంకినల్లి: పూతదశ నుంచి గింజలు గట్టిపడే దశవరకు కంకినల్లి బెడద ఎక్కువగా ఉంటుంది. పసుపుపచ్చ రంగులో ఉన్న వందల కొద్దీ నల్లులు కంకిని ఆశించి రసం పీల్చి నష్టపరుస్తాయి. గింజలు కట్టక 10-80 శాతం నష్టం జరుగుతుంది. గాలిలో తేమ ఎక్కువగా ఉన్నపుడు నల్లిసోకిన కంకులపై బూజు తెగులు ఎక్కువగా రావడానికి అవకాశం ఉంది. దీని నివారణకు కార్బరిల్ 5 శాతం పొడి మందును ఎకరానికి 8 కిలోల చొప్పున కంకులపై చల్లాలి.

– న్యూస్‌టుడే, గరిడేపల్లి



మోడుపై గూడు

మోడు వృక్షంపై ఇలా పక్షుల గూడు ఆకట్టుకుంటోంది. రాజీవ్ రహదారిపై కోహెడ మండలం శనిగరం చౌరస్తా వద్ద అగుపిస్తున్న ఈ చెట్టును అందరు ఆసక్తిగా గమనిస్తున్నారు. - రమేశ్, శనిగరం

పౌర పాత్రికేయం

మీ చేతిలో సెల్‌ఫోన్ ఉందా? ఎక్కువ మందిని ప్రభావితం చేస్తున్న అంశాలను, స్ఫూర్తిదాయక, మానవీయ చిత్రాలను క్లిక్ మనిపించారా? మీ పేరు, ప్రాంతం తదితర వివరాలతో వాటిని మీరూ 'ఈనాడు'కు పంపొచ్చు.

వాట్సాప్ నంబరు: 80085 73212

గ్రాసం గోస



రహదారి పక్కన ఉన్న గడ్డిని మేస్తూ గొర్రెలు ఆకట్టుకున్నాయి. ఆకలి తీర్చుకునే క్రమంలో జీవాలు రోడ్డు కట్టపైకి ఎక్కాయి. రామాయంపేట సమీపంలోని జాతీయ రహదారిపై కనిపించిన దృశ్యమిదీ. - రాజా, రామాయంపేట



అదిరేలా.. బెదిరేలా..!

పంటను వేయడమే కాదు. దాన్ని రక్షించుకోవడం ఓ కళ. అందుకే చిన్నకోదూరు మండలం రామునిపట్ల శివారులోని ఓ చిక్కుడు పంటలో అదిరిపోయేలా.. పక్షులు బెదిరిపోయేలా ఎరుపు రంగు దుస్తుల్లో ఏర్పాటు చేసిన బొమ్మ భలేగా కనిపిస్తోంది. - స్థానికుడు, చిన్నకోదూరు

గల్ఫ్ బాట వీడి.. ప్రగతి ఒడి చేరి

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్న యువత

న్యూస్‌టుడే, మిరుదొడ్డి

దూరపు కొండలు నునుపు అన్న చందంగా దళారుల మాటలు నమ్మి గల్ఫ్ బాట పట్టి చివరికి ఆర్థికంగా నష్టపోయిన యువత తిరిగి స్వదేశంలోనే ఉన్నతంగా జీవిస్తున్నారు. చదువులో కాస్తా వెనుకబడినా... చదువుకునే స్థోమత లేని వారు స్థానికం ఉండే వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా జీవించాలి. జిల్లాలోని యువకుల్లో అత్యధిక శాతం ఆలోచించేది ఉపాధి వెతుక్కుంటూ విదేశాలకు వెళ్లాలని.....తక్షణమే పాస్‌పోర్టు తీసుకొని పయనమవుతున్నారు. గడచిన ఐదేళ్లలో మండల మిరుదొడ్డి నుంచి సుమారు 50 మంది యువకులు గల్ఫ్ బాట పట్టారు. అక్కడ అనేక ఇబ్బందులు ఎదుర్కొని సొంత ఊరికి మించింది లేదంటూ 20 మంది ఇంటి ముఖం పట్టారు. ఉన్నత విద్య పూర్తి చేసి పాశ్చాత్య దేశాలకు వెళ్తున్న వారి స్థితిగతులు చాలా వరకు మెరుగ్గా ఉంటుండగా... కూలీ పనులకు గల్ఫ్ బాట పడుతున్న వారు ఆర్థిక పురోగతి సాధించడం లేదు. అప్పులు చేసి వెళ్లిన వారు అవి తీరకుండానే ఇంటి బాట పడుతున్నారు. కొందరు ఆర్థికంగా మరింత చితికిపోయి చిన్నాభిన్నం అవుతున్నారు. అలాంటి యువకుల్లో కొందరు ఆత్మవిశ్వాసంతో మళ్లీ పొలం బాట పట్టగా మరి కొందరు కులవృత్తులు, ప్రైవేటు ఉద్యోగాలు చేసుకుంటూ ముందుకు సాగుతున్న వైనంపై 'న్యూస్‌టుడే' కథనం.



వరికి నీరు పెడుతున్న యాదగిరి

గల్ఫ్ వద్దు స్వదేశమే ముద్దు..

- యాదగిరి, మిరుదొడ్డి



మాది మిరుదొడ్డి. నేను 2012-15 వరకు బైరన్‌లో ఉన్నా అక్కడ కారు డ్రైవర్‌గా అతి తక్కువ వేతనానికి మూడేళ్లు పనిచేశా. గల్ఫ్‌లో ఎన్ని సంవత్సరాలు పని చేసినా ఏం లాభం లేదని గ్రహించి స్వగ్రామానికి తిరిగి వచ్చా. సొంతంగా భూమి లేకపోవడంతో గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద ఆరు ఎకరాలు కౌలుకు తీసుకొని వరి, ఆరుతడి పంటలు సాగు చేస్తున్నా. లాభాలు రావడంతో తక్కువ కాలంలోనే రెండు ఎకరాల భూమి కొనుగోలు చేశా. ప్రస్తుతం గ్రామంలో నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేసే ప్రయత్నంలో ఉన్నా. మరో రెండు ఎకరాల భూమి కౌలుకు తీసుకొని వరి పండిస్తూ లాభాలు గడిస్తున్నా. మా నాన్న సైతం గల్ఫ్ నుంచి తిరిగి వచ్చి ప్రస్తుతం వ్యవసాయంలో నాకు సాయంగా ఉంటున్నారు.

కులవృత్తికి సాటిలేదు గువ్వల చెన్నా..

- సంతోష్‌కుమార్, మిరుదొడ్డి




నేను దుబాయ్‌కు వెళ్లిన రెండేళ్లకే వెనక్కి వచ్చా. అక్కడ కష్టించిన విధానంతో పోలిస్తే ఇక్కడ కుల వృత్తి అయిన క్షౌరవృత్తి సులువుగా ఉండడంతో దాంతో పాటు నాకున్న మూడెకరాల భూమిలో పంటలు సాగు చేయడం మొదలు పెట్టా. సాగు ఖర్చులు తగ్గించుకోవడంపై దృష్టి సారించా. దిగుబడి స్థిరంగా వచ్చేలా వరిలో కొత్త రకం విత్తనాలు వేయడం తదితరాల్లో కాస్తా ఎక్కువ మిగులుబాటు అయింది. ఇటీవల ట్రాక్టరు, హార్వెస్టర్ ఇతరత్రా యంత్రాలు, గడ్డి మందులు తదితర సాంకేతికత రావడంతో పొలం పనుల్లో శ్రమ చాలా వరకు తగ్గింది. ప్రస్తుతం గల్ఫ్‌లో సంపాదించిన దానికి రెట్టింపు ఆదాయం రావడం ఆనందంగా ఉంది.

సింగపూర్ నుంచి తిరిగి వచ్చి..

- అనిల్‌రెడ్డి, మిరుదొడ్డి

స్థానికంగా ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సమయంలో గల్ఫ్‌కు వెళితే ఆర్థికంగా ఎదుగుతామని మిత్రులు చెప్పిన మాటాలు నమ్మి సింగాపూర్ వెళ్లా. అక్కడ కూడా పూర్తి స్థాయిలో ఆర్థిక మిగులుబాటు లేకపోవడంతో తిరిగి వచ్చి హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేసేవాడిని. అనంతరం హైదరాబాద్‌లో కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి ఉపాధి పొందుతున్నా. ఇక్కడ భార్య, తల్లితో సుఖంగా జీవించడం ఆనందంగా ఉంది.



పరీక్షలు రాస్తున్న విద్యార్థులు (పాతచిత్రం)

ఇంటర్‌లో గ్రేడింగ్ అమలుకు యోచన..!

- ఈ విద్యాసంవత్సరం అమలుకు కసరత్తు

పెద్దశంకరంపేట, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో సంస్కరణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇంటర్‌లో మార్కుల విధానానికి స్వస్తి పలికి గ్రేడింగ్ విధానం అమలు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరంలో మార్కుల పద్ధతిలో పరీక్షలు రాశారు. ఈ మేరకు తొలి ఏడాది చదువుతున్న వారికి ఈ సారి నుంచి ఈ గ్రేడింగ్ విధానం అమలు చేయాలని అధికారులు భావిస్తున్నారు. 2018 ఫిబ్రవరి 28 నుంచి నిర్వహించే ప్రథమ ఇంటర్ పరీక్ష నుంచే కొత్త విధానం అమల్లోకి రానుంది. ఈ సారి ప్రథమ సంవత్సరం పరీక్షలు రాస్తున్న విద్యార్థులు సాధించిన మార్కులను పరిగణనలోకి తీసుకుని ఏడు రకాల గ్రేడ్లు కేటాయించనున్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 2018-19 నుంచి ఈ కొత్త విధానం అమలుకు సన్నద్ధమయ్యారు.

పాయింట్ల రూపంలో.. మెదక్ జిల్లాలో మొత్తం 60 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. మొత్తం 16,580 మంది ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు చదువుతున్నారు. ఈ సంవత్సరం నుంచే జీపీఏ విధానం ద్వారా విద్యార్థులకు మార్కులు తెలుసుకునే వీల్లేకుండా గ్రేడింగ్ విధానం అమలు చేయనున్నారు. ఏ1, ఏ2, బీ1, బీ2, సీ1, సీ2, డీ1 పాయింట్ల రూపంలో ఉత్తీర్ణత వెల్లడించనున్నారు. 91-100 మార్కులకు గ్రేడ్ ఏ1 (10), 81-90 మార్కులకు ఏ2 (9.0), 71-80 బీ1 (8.0), 61-70 మార్కులకు సీ1 (6.0), 41-50 మార్కులకు సీ2 (5.0 పాయింట్లు), 0-34 మార్కులు మధ్యన వస్తే అనుత్తీర్ణతగా ప్రకటించనున్నారు. ఇప్పటికే పదో తరగతిలో ఈ గ్రేడింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. దీంతో పది విద్యార్థులపై మార్కుల ఒత్తిడి తగ్గింది. ఇదే పద్ధతిని ఇంటర్‌లో ప్రవేశానికి బోర్డు కసరత్తు చేపట్టింది.

ప్రయోజనాలు ఇలా.. పోటీతత్వంలో ఒక్కమార్కు తక్కువైనా విద్యార్థుల్లో నిరాశ కలుగుతుంది. గ్రేడింగ్ విధానం వల్ల ఇక ఈ సమస్య ఉండదు. మార్కుల్లో కొద్దిపాటి వ్యత్యాసం ఉన్నా అందరికీ ఒకే గ్రేడింగ్‌లోకి వస్తారు. కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలల మధ్య పోటీ తగ్గుతుంది. తమది మొదటి ర్యాంకు అని చెప్పుకొనే అవకాశం ఉండదు. భవిష్యత్తులో విద్యార్థుల ప్రతిభకు మంచి అవకాశాలు లభిస్తాయి.

జీవో రావాల్సి ఉంది

- నర్సింలు డీఐఈఓ, మెదక్

గ్రేడింగ్ విధానం ఈ ఏడాది నుంచి అమలు జరిగే అవకాశం ఉంది. 90 శాతానికిపైగా గ్రేడింగ్ వచ్చే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన జీవో మాత్రం బోర్డు నుంచి రావాల్సి ఉంది.

ఒత్తిడి తగ్గుతుంది

అవనీష్‌రెడ్డి, ప్రిన్సిపల్, పెద్దశంకరంపేట



గ్రేడింగ్ విధానం అమల్లోకి రానున్నట్లు సమాచారం. దీని వల్ల చాలా వరకు విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుంది. మార్కులు స్పష్టంగా తెలియకుండా గ్రేడింగ్ రావడం వల్ల వారిలో ఆత్మనూన్యతభావం తగ్గుతుంది. ముఖ్యంగా ప్రైవేటు కళాశాలలు విద్యార్థులపె అనవసర ఒత్తిడి చేయకుండా ఉంటుంది.

4న జిల్లా సబ్ జూనియర్ ఎంపికలు

సిద్దిపేట టౌన్: సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4న ఉదయం 9.30 గంటలకు జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి వెంకటస్వామి తెలిపారు. పరుగుపందెం, హైజంప్, షాట్‌పుట్ పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి కలిగిన 10, 12, 14 సంవత్సరాల విభాగాల బాలబాలికలు పాల్గొనాలని సూచించారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఈ నెల 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరిగే రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 97040 61543 చరవాణిలో సంప్రదించాలని సూచించారు.

'రెడ్లకు రిజర్వేషన్లు కల్పించాలి'

సిద్దిపేట రూరల్: రెడ్డి సామాజిక వర్గానికి చెందిన యువతకు స్వయం ఉపాధి కల్పించేలా సహకార సంఘాల్లో చేయూతనివ్వాలని రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడు డి.బాపురెడ్డి కోరారు. సిద్దిపేట గ్రామీణ మండలం నారాయణరావుపేటలో సోమవారం ఆయన మాట్లాడుతూ రెడ్డి కులస్థులకు అగ్రవర్ణం పేరిట ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం లేదన్నారు. 60 సంవత్సరాలు నిండిన రైతులకు అన్నదాత పేరిట ప్రభుత్వం నెలకు రూ.5 వేల పింఛను అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రత్యేక నిధులతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ నెల 28న హైదరాబాద్‌లో రెడ్డి జన జాగృతి పేరిట సమావేశం నిర్వహిస్తామని, జిల్లా నుంచి అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఆయన వెంట జిల్లా యువజన అధ్యక్షుడు మహేశ్‌రెడ్డి, రాజిరెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నర్సాపూర్

జీవాలకు గాలికుంటు టీకాలు

హత్నూర: మండల కేంద్రమైన హత్నూరలో సోమవారం పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. పశువైద్యాధికారులు గ్రామంలోని ప్రతి రైతు ఇంటి వద్దకు వెళ్లి జీవాలకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా స్థానిక పశువైద్యాధికారి సంతోష్‌రెడ్డి రైతులకు పలు సూచనలు చేశారు. టీకా తప్పని సరిగా వేయించాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.

సేవా దృక్పథం.. ఉత్సాహం

సాయం అందించే గుణం:

– విజయ్‌కుమార్, కార్యక్రమ అధికారి



జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థుల్లో సేవాదృక్పథం అలవడుతుంది. సమాజానికి తనవంతుగా సహాయం చేయడానికి అవకాశం కలుగుతుంది. వారం రోజుల పాటు విద్యార్థులు ఉత్సాహంగా పనిచేశారు. శ్రమదానం ద్వారా రోడ్లను, వీధులను శుభ్రం చేశారు. పలు అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

మంచి అనుభూతి..: జి.సాయికుమార్, వలంటీర్



శిబిరానికి వచ్చి వారం రోజుల పాటు గ్రామంలో ఉండి సేవలు అందించడం బాగా తృప్తి ఇచ్చింది. ఇంటి దగ్గర చేయని పనులను ఇక్కడ నేర్చుకున్నాం. గ్రామస్థులందరికీ తమవంతుగా సేవలు అందించడం సంతోషంగా ఉంది. వలంటీర్‌గా రావడం మంచి అనుభూతినిచ్చింది.

గ్రామస్థులతో పని చేయడం..:

– నవీన్‌కుమార్, వలంటీర్



ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ద్వారా గ్రామంలో పని చేయడం ఎంతో బాగుంది. అందరితో కలిసి ఉత్సాహంగా మమేకం కావడం సంతోషంగా ఉంది. శ్రమదానం చేసి పరిసరాలను బాగు చేశాం. శిబిరం ద్వారా ఎన్నో నేర్చుకున్నాం.

న్యూస్‌టుడే, కౌడిపల్లి

మహ్మద్‌నగర్‌లో ప్రత్యేక శీతాకాల శిబిరం

విద్యార్థుల్లో సేవా దృక్పథం అలవర్చడానికి జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) ఎంతో దోహదపడుతుంది. సమాజహితం కోసం గ్రామాల్లో పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం వల్ల సేవ అందించాలన్న ఆలోచనకు కళాశాల స్థాయిలోనే బీజం పడుతుంది. విద్యార్థులు సైతం ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ తమవంతు సేవలు అందించి గ్రామస్థులతో మమేకమవుతుండటం విశేషం. పలుగుపార చేతిలో పట్టుకొని ముందుకు కదిలారు. శ్రమదానం ద్వారా గ్రామంలో శుభ్రతకు నడుం బిగించారు. వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించి శభాష్ అనిపించుకుంటున్నారు. పథకంలో భాగంగా విద్యార్థులు వారం రోజుల పాటు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉంటూ అందరూ మెచ్చేలా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుండటం గమనార్హం.

కౌడిపల్లి మండలం మహ్మద్‌నగర్ గ్రామంలో ఇటీవల జాతీయ సేవా పథకంలో భాగంగా వారం రోజుల పాటు ప్రత్యేక శీతాకాల శిబిరం నిర్వహించారు. కౌడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 50 మంది ఇందులో పాల్గొన్నారు. ప్రిన్సిపల్ వెంకటరామారావు పర్యవేక్షణలో ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమ అధికారి విజయ్‌కుమార్, సహాయ అధికారి సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు వలంటీర్లుగా తమ సేవలు అందించారు. శిబిరంలో భాగంగా తొలిరోజున గ్రామంలో బ్యానర్‌తో నినాదాలు చేస్తూ భారీగా ర్యాలీ చేపట్టారు. గ్రామ పంచాయతీ కేంద్రం మహ్మద్‌నగర్‌తో పాటు మధిర గ్రామం కన్నారం తండాలో వివిధ రకాల పనులు చేపట్టి ప్రజలతో కలిసిపోయారు.

- గ్రామంలోని మిషన్ భగీరథ పథకం కింద పైప్‌లైన్లు తీయడంతో ఏర్పడిన గుంతలను విద్యార్థులు గ్రామ శివారులోని చెరువు వద్ద నుంచి మట్టి తీసుకొచ్చి పూడ్చివేశారు.
- మహ్మద్‌నగర్, కన్నారం గ్రామాల్లోని కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించారు.
- గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద ఉన్న ముళ్ల పొదలను తొలగించి శుభ్రం చేశారు.
- బతుకమ్మ ఘాట్, వైకుంఠధామం వద్ద ఫెన్సింగ్ ఏర్పాటుకు గుంతలు తీసి కడీలు పాతారు.
- పలుచోట్ల రోడ్లపై మొరం వేసి చదునుచేశారు.
- ఆయా పాఠశాలల వద్ద శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు.
- ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించడంతో పాటు శౌచాలయాల వినియోగం, అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాల గురించి సైతం తెలియజేశారు.
- విద్యార్థులకు పెన్నులు, రాత పుస్తకాలు వితరణ చేశారు.
- పలు చోట్ల మొక్కలకు పాదులు తీసి కలుపు మొక్కలను తొలగించారు.

అందరి సహకారంతో..

గ్రామ సర్పంచి దివ్య, సహకార సంఘం డైరెక్టర్ వెంకన్న తదితరులు శిబిరం నిర్వహణకు పూర్తిగా సహకరించారు. కన్నారం ఉన్నత పాఠశాల హెచ్ఎం సైదానాయక్ పాఠశాలలో విద్యార్థులకు వసతి కల్పించారు. కళాశాల అధ్యాపకులు మురళీధర్‌రెడ్డి, శ్రీకాంత్, గిరిధర్‌రావు, అనిత, జే.దుర్గయ్య, డి.దుర్గయ్య, మహేందర్‌రెడ్డిలు నిరంతరం ప్రోత్సహించారు. శిబిరం ముగింపు సందర్భంగా విద్యార్థులు గ్రామంలో నిర్వహించిన సర్వే నివేదికను ఎంపీపీ పద్మ చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపల్ వెంకటరామారావులు గ్రామ సర్పంచి దివ్యకు అందజేశారు. శిబిరంలో పాల్గొన్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు.


చెరువు మట్టిని ట్రాక్టరులో తరలిస్తున్న విద్యార్థులు


పాఠశాల వద్ద శ్రమదానం చేస్తూ..

న్యూస్‌టుడే, వెల్దుర్తి

సమస్య: దామరంచ అటవీ ప్రాంతంలో శిథిలమైన చెక్ డ్యాంలను పునరుద్ధరిస్తే భూగర్భజలాలు పెరగడంతో పాటు జంతువులకు ఉపయోగకరంగా ఉంటుంది.

– కుమార్, దామరంచ

సమాధానం: చెక్‌డ్యాంల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపిస్తాం. నిధులు రాగానే పనులు చేయిస్తాం.

– కృష్ణమూర్తి, అటవీశాఖ బీట్ అధికారి, దామరంచ

సమస్య: మాసాయిపేట ప్రాథమిక పాఠశాల భవనం పక్కనే రక్షిత ట్యాంకు ఎప్పుడు కూలుతుందో తెలియని దుస్థితి నెలకొంది. – రాధాకృష్ణ, మాసాయిపేట

సమాధానం: ఇప్పటికే శిథిలమైన ట్యాంకును తొలగించాలని గ్రామ పంచాయతీ వారికి ఆదేశాలు ఇచ్చాం.

– అరవింద్, ఏఈ, గ్రామీణ తాగునీటి విభాగం, వెల్దుర్తి

సమస్య: రామంతాపూర్ పాఠశాల ఆవరణలో రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు మద్యం తాగి అపరిశుభ్రం చేస్తున్నారు. – రాజయ్య, రామంతాపూర్

సమాధానం: రెవెన్యూ సహాయకులతో పాటు ఉపాధి హామీ సిబ్బందిని సైతం వినియోగించి నిఘా పెట్టిస్తాం. తగు చర్యలు తీసుకుంటాం.

– కృష్ణన్, ఎంపీడీవో, వెల్దుర్తి

సమస్య: శేరిల ప్రాథమిక పాఠశాల ప్రహరీ పక్కనే చెత్త వేయడంతో పాటు బహిరంగ మలవిసర్జన చేసి దుర్గంధంగా మారుస్తున్నారు. – పెంటయ్య, శేరిల

సమాధానం: బహిరంగ మల, మూత్ర విసర్జన చేసే వారిపై చర్యలు తీసుకుంటాం. అలాగే పాఠశాల పక్కన చెత్త వేయకుండా కట్టడి చేస్తాం.

– జయపాల్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ, వెల్దుర్తి

ఇలా అయితే రాకపోకలు ఎలా..!


మాసాయిపేట రైల్వేగేటు వద్ద తవ్వి వదిలేశారిలా..

వెల్దుర్తి: రైల్వే అధికారుల నిర్లక్ష్యం.. ప్రమాదాలకు దారి తీస్తోంది. నాలుగు రోజుల కిందట మండలంలోని బొమ్మారం రైల్వే గేటును దాటుతున్న సిమెంట్ లారీ దిగబడిన విషయం తెలిసిందే. వాహనాన్ని బయటకు తీసేందుకు గంట పాటు శ్రమించాల్సి వచ్చింది. ఈ ఘటన జరిగిన తర్వాత కూడా సంబంధిత అధికారులు మేల్కోలేదు. మండలంలోని మాసాయిపేట వద్ద ఉన్న రెండు గేట్ల వద్ద సైతం మరమ్మతుల కోసం తవ్విన గుంతలను పూడ్చకపోవడం గమనార్హం. గేట్ల వద్ద అధ్వానంగా మారిన తారును తొలగించి మళ్లీ వేయడానికి సిబ్బంది తవ్వకం పనులు చేపట్టారు. దీంతో కంకర తేలి, గుంతలు పడి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇకనైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, ప్రయాణికులు విన్నవిస్తున్నారు.

వెయ్యి మందితో యువసేన


సమావేశంలో మాట్లాడుతున్న దిగంబర్

శివ్వంపేట: నియోజకవర్గంలో వెయ్యి మంది ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన యువకులతో ముదిరాజ్ యువసేన ఏర్పాటుచేస్తున్నట్లు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దిగబర్‌రావు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని దొంతి గ్రామంలో సంఘం సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న ఆయన మాట్లాడారు. సంఘం బలోపేతానికి ప్రతి గ్రామంలో యువసేన కమిటీలు ఏర్పాటుచేస్తామని చెప్పారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా చదివే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. యువకులకు 75 శాతంపై రాయితీపై రూ.5లక్షల వరకు ప్రభుత్వం రుణాలు అందించి ఉపాధి కల్పించాలన్నారు. సంఘం జిల్లా అడ్‌హాక్ కమిటీ సభ్యుడు పిట్ల సత్యనారాయణ, గ్రామ అధ్యక్షుడు చుక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణం.. తీరనున్న అవస్థలు

వెల్మకన్నె (కౌడిపల్లి): మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలోని దేవుని చెరువు వద్ద వంతెన నిర్మాణం చేపడుతున్నారు. గ్రామంలోని వెంకటేశ్వర ఆలయం ముందు నుంచి కొల్చారం మండలం హంసాన్‌పల్లి, పోతురెడ్డిపల్లి తదితర గ్రామాలకు, తండాలకు వెళ్లేందుకు ఇప్పటికే రోడ్డు మార్గం ఉంది. ఆలయం పక్కనే దేవుని చెరువు ఉండటంతో వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువు నిండినప్పుడల్లా రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితులను గమనించిన ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చూపిన చొరవతో వంతెన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. రూ.30 లక్షలు రావడంతో ఈ ప్రాంతంలో పనులను ప్రారంభించారు. ప్రస్తుతం వంతెన నిర్మాణం పూర్తయ్యే దశలో ఉంది. పంచాయతీరాజ్ కౌడిపల్లి సబ్‌డివిజన్ డీఈ వేణుగోపాల్, ఏఈ మధుబాబు నిరంతరం పనులను పర్యవేక్షిస్తున్నారు. పనులు పూర్తయి అందుబాటులోకి వస్తే రాకపోకలకు ఇబ్బందులు తీరుతాయి.


కొనసాగుతున్న పనులు

ప్రమాదంలో వీఆర్వోకు తీవ్ర గాయాలు

వెల్దుర్తి: వెల్దుర్తి మండలం రామంతాపూర్‌కు చెందిన గ్రామ రెవెన్యూ అధికారి మధుకుమార్ ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం హైదరాబాద్ శివారులోని సూరారం వద్ద ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్నారు. మధుకుమార్ ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా నిద్ర మబ్బులో శివ్వంపేట మండలం చండీ వద్ద రోడ్డు పక్కగా ఉన్న చెట్టుకు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారని వెల్దుర్తి గిర్ధావర్ రమేష్‌యాదవర్ తెలిపారు.

నిధుల మంజూరుకు వినతి

నర్సాపూర్: మేజర్ గ్రామపంచాయతీ అయిన నర్సాపూర్‌లోని కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, కొత్త నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని స్థానిక సర్పంచి వెంకటరమణారావు ఓ ప్రకటనతో ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్ల కిందట నిర్మించిన భవనం కావడంతో అధ్వానంగా మారి పూర్తిగా దెబ్బతిందని వాపోయారు. స్లాబు పెచ్చులూడుతుండగా, కొన్నిచోట్ల ఇనుప చువ్వలు పైకి తేలాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది భయాందోళన చెందుతున్నారని, సంబంధిత అధికారులు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించాలని కోరారు.

నర్సాపూర్

ఆరాధనోత్సవాలకు దర్గా ముస్తాబు

గంగాయిపల్లి, శివ్వంపేట: మండలంలోని గంగాయిపల్లి గ్రామంలో ఉన్న దర్గాలో అప్పగారి వార్షిక ఆరాధనోత్సవాలు ఈ నెల 2 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. మంగళవారం గంధం ఊరేగింపు, 3న దీపారాధన, 4న వేదాంత హారతి, ఖురాన్ పఠనం, రోజూ కవ్వాళి జరుగుతాయని ఆశ్రమ నిర్వాహకులు నసిరొద్దీన్ నర్సింలు చిష్తి తెలిపారు.

కొత్త ఏడాదికి ఘన స్వాగతం


నర్సాపూర్‌లో యువకుల నృత్యాలు


కొల్చారం బీసీ వసతిగృహంలో..

నర్సాపూర్: నూతన సంవత్సరం'2018కి స్వాగతం పలుకుతూ నర్సాపూర్‌లో అర్ధరాత్రి యువత, విద్యార్థులు వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. వేడుకల్లో భాగంగా సందడి చేస్తూ కేకులు కోయడంతో పాటు నృత్యాలు చేశారు. యువకులు బృందాలుగా ఏర్పడి సంబరాలు చేసుకున్నారు. నృత్యాలు చేస్తూ సందడి చేశారు. 12 గంటలు కాగానే ఒకరినొకరు శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. వాట్సాప్, ముఖచిత్రం వంటి సామాజిక మాధ్యమాల్లో శుభాకాంక్షల సందేశాలు హోరెత్తాయి. స్థానిక బీవీఆర్‌ఐటీ కళాశాలలోని వసతిగృహం విద్యార్థులు వేడుకలను ఘనంగా జరిపారు.

శివ్వంపేట: ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి, సోమవారం ప్రజలు సంబురాలు జరుపుకొన్నారు. మండలంలో పలుచోట్ల యువకులు కేకు కోసి మిఠాయిలు పంచుకున్నారు. శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. తెల్లవారుజామునే మహిళలు, యువతులు, చిన్నారులు తమ ఇళ్ల వాకిళ్లను రంగవల్లులతో తీర్చిదిద్దారు.

కౌడిపల్లి: మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల్లో యువత, మహిళలు, విద్యార్థులు, చిన్నారులు సంబరాల్లో మునిగి తేలారు. ఆదివారం రాత్రి 12 గంటల తర్వాత కేకులను కట్ చేశారు. పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. సోమవారం తెల్లవారుజామునే మహిళలు, యువతులు తమ ఇళ్ల ముందు అందమైన రంగవల్లులను వేసి కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. స్థానిక ఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామాల్లో తగిన బందోబస్తును ఏర్పాటు చేశారు.

వెల్దుర్తి: నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థినులు, యువతులు ఇళ్ల ముందు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో యువకులు కేకులు కట్ చేసి నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

నర్సాపూర్ రూరల్: నూతన సంవత్సర వేడుకలు నర్సాపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇళ్ల మందు ముగ్గులు వేశారు. ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

కొల్చారం: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం అర్ధరాత్రి వేడుకలు నిర్వహించి నూతన వత్సరానికి స్వాగతం పలికారు. ప్రజలు, చిన్నపిల్లలు, యువకులు ఎంతో ఉత్సాహంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొంటూ సందడి చేశారు. స్థానిక బీసీ వసతిగృహంలో సంక్షేమాధికారి విద్యార్థులతో కలిసి కేకు కట్ చేశారు.

హత్నూర: నూతన సంవత్సరం వేడుకలు మండలంలో వైభవంగా జరిగాయి. చిన్నాపెద్దా తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకొన్నారు. యువకులు కేకులు కట్ చేసి వేడుకలు కొనసాగించారు. ప్రభుత్వ వసతిగృహాల్లో, గురుకులాల్లో విద్యార్థులు సందడి చేశారు. సోమవారం తెల్లవారుజామునే మహిళలు తమ ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి వాకిళ్లను అందంగా తీర్చిదిద్దారు.


దొంతిలో యువకుల సంబరం..


కౌడిపల్లిలో..


దౌల్తాబాద్‌లో ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళలు



నర్సాపూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు మాజీ మంత్రి, ఉమ్మడి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు సునీతారెడ్డి హైదరాబాద్‌లోని ఆమె నివాసగృహానికి సోమవారం తరలివెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌గుప్త, నర్సాపూర్ సర్పంచి రమణారావు, పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం తదితరులు ఉన్నారు.

– న్యూస్‌టుడే, నర్సాపూర్

గ్యాస్ సమాచారం

శివ్వంపేట: స్థానిక వెంకటరమణ భారత్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో నమోదు చేసుకున్న వినియోగదారులకు 48 గంటల్లో గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. గ్యాస్ సరఫరాలో సమస్యలు ఉంటే 08458-258777, 9908083334 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

వైభవంగా గొల్లపల్లి జాతర


బోనాల ఊరేగింపు

నర్సాపూర్ రూరల్: మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఉన్న శివ పంచాయతన సహిత కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో జాతర సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఆలయ నిర్మాణ దాత, గౌడసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ ఉదయం ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. మధ్యాహ్నం సామూహిక ఘటాభిషేకం, గండదీపాలు, కల్యాణం, అగ్నిగుండం తదితర కార్యక్రమాలు కొనసాగాయి. సాయంత్రం మహిళలు అందంగా అలంకరించిన బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి స్వామి, అమ్మవార్లకు సమర్పించారు. ఆలయ పరిసరాలు భక్తుల రాకతో సందడిగా మారాయి. సమీప జక్కపల్లి, ఆద్మాపూర్ గ్రామాల నుంచి ప్రత్యేకంగా అలకంరించిన గుమ్మటాల బండ్లు ప్రత్యేక అకర్షణగా నిలిచాయి. పోతరాజుల విన్యాసాలు, కరీంనగర్ జిల్లాకు చెందిన కళాకారులు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పూజారులు హరిప్రసాద్‌శర్మ, ఒగ్గు బక్కయ్య, నవీన్‌గౌడ్, కృష్ణగౌడ్, కిరణ్‌గౌడ్, నర్సింగ్, కృష్ణ, మహిపాల్‌రెడ్డి, శ్రీశైలంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గండదీపాలు తీసుకొస్తున్న భక్తులు

ఇంక్రిమెంట్ ప్రకటనపై హర్షం

మెదక్, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్తు సరఫరా నేపథ్యంలో విద్యుత్తు ఉద్యోగులకు స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ ఇస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనపై తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు కార్మిక సంఘం (టీఆర్‌వీకేఎస్) దక్షిణ మండల విద్యుత్తు పంపిణీ సంస్థ (టీఎస్ఎస్పీడీసీఎల్) అధ్యక్షులు భాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు, సీఎండీ రఘుమారెడ్డిలు సీఎంను కలిసిన సందర్భంగా ఈ ప్రకటన చేశారని తెలిపారు.

డైనందిని, కాలమానిని ఆవిష్కరణ

మెదక్, న్యూస్‌టుడే: టీపీఆర్టీయూ ఉమ్మడి జిల్లా నూతన సంవత్సర-2018 డైనందిని, కాలమానిని శాసనసభ ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీఆర్టీయూ సంగారెడ్డి, మెదక్ జిల్లాల అధ్యక్షులు లచ్చిరెడ్డి, సంజీవయ్య, నాయకులు కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, మురళీధర్, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, హైదర్ హుస్సేన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో భక్తుల పూజలు

న్యూస్‌టుడే, శివ్వంపేట, కౌడిపల్లి, వెల్దుర్తి, కొల్చారం

నూతన సంవత్సరం ఆరంభం సందర్భంగా సోమవారం భక్తులు తమ ప్రాంతాల్లోని ఆలయాలకు భారీగా తరలివెళ్లారు. ప్రత్యేక పూజలు చేపట్టి ఈ ఏడాదంతా మంచి జరగాలని కోరుకుంటూ ఆరాధించారు.

✦ శివ్వంపేట మండలంలోని సికింద్లాపూర్‌లో వెలిసిన లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేపట్టారు. కోనేరులో పుణ్యస్నానాలు చేసి స్వామిని దర్శించుకున్నారు. భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ప్రధానార్చకుడు ధనుంజయశర్మ, పూజారి విద్యాకర్ చారి ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగాయి.

✦ కౌడిపల్లి మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలోని రాయగిరి వెంకటేశ్వరస్వామి, భ్రమరాంభ మల్లికార్జునస్వామి ఆలయాలు సైతం భక్తులతో సందడిగా మారాయి. ప్రత్యేక పూజలు కొనసాగాయి.

✦ వెల్దుర్తి మండలవ్యాప్తంగా ఆలయాల్లో భక్తులు విశేష పూజలు చేపట్టారు. బస్వాపూర్‌లో వెలిసిన భ్రమరాంభ సహిత మల్లికార్జున స్వామి ఆలయంలో, మెల్లూరు పోచమ్మ, మాసాయిపేట సాయి బాబా ఆలయాల్లో కోలాహలం నెలకొంది. అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగాయి. వెల్దుర్తి, కుకునూర్ పెంథకోస్థు చర్చిలలో, బండపోసానిపల్లిలో సీఎస్ఐ చర్చి, మాసాయిపేట బిలివర్స్ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

జైన్ మందిర్‌లో..

కొల్చారంలోని ప్రసిద్ధ జైన్ మందిర్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మండలవాసులే కాకుండా జంటనగరాల నుంచి భక్తులు తరలివచ్చారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లోని చర్చిలలో సైతం ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.


బస్వాపూర్ మల్లికార్జునస్వామి ఆలయంలో పూజలు


జైన్ మందిర్‌లో..


వెల్దుర్తిలోని చర్చిలో ప్రార్థనలు